Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు పసమూలికలతో వైద్యచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :24 | సంచిక :107 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | మంగళవారం 05 ఆగస్టు 2025 | పేజీలు :12 | వెల రూ5 /-


## భారత లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్



**హైదరాబాద్, ఆగస్టు4:**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే నేడు హైదరాబాద్ ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసీసీ రాజధానిగా ఎదిగిందని, నేటి ఈ కార్యక్రమమే అందుకు నిదర్శనం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఎలీ లిల్లీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది %వశ్రీఖఅస్త్రుఅఖ =అంఱఅస్త్ర% 2047 దిశగా మేం వేసిన మరొక ముఖ్యమైన అడుగు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన మంత్రి శ్రీధర్ బాబుకి, జయేష్ రంజన్ కి, ఇందులో పాలుపంచుకున్న అధికారులందరికీ నా హృదయపూర్వక అభినందనలుఎలీ లిల్లీ సంస్థ నాయకత్వాన్ని, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. తెలంగాణపై నమ్మకం ఉంచి, అండగా నిలిచి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నందుకు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, కార్పొరేషన్లకు, కంపెనీలకు ధన్యవాదాలు. ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను వేగవంతం చేయడానికి దోహదం చేస్తుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్ ప్రపంచ వ్యాప్తంగా రోగుల సమస్య పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషించనుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయడమంటే ఈ సిటీ ఘనతను ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్, లీడర్‌షిప్, విజన్ ఉంది. ఇక్కడ మంచి పాలసీలు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ సంస్థకు హైదరాబాద్ అనుకూలమైన కేంద్రంగా మారింది. భారత లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందింది. ఇక్కడ 2000కు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఉన్నాయి. 200కి పైగా అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో తెలంగాణలోనే సుమారు 40 శాతం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 వ్యాక్సిన్లలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం, లేదా తయారు కావడం రాష్ట్రానికి గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారతదేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన డెవలప్‌మెంట్ సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ సంస్థలు హైదరాబాద్ నగరాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన గమ్యస్థానంగా భావిస్తున్నాయి. ఎలీ లిల్లీ సంస్థ రాకతో లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ మరో మెట్టుకు చేరుకుంది. మధుమేహం (%ణఖూఎవ్వం%), ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ చేస్తున్న కృషి గేమ్ ఛేంజర్ గా నిలిచిపోతుంది. ఆ సంస్థ కృషి మిలియన్ల మంది జీవితాలను రక్షించడానికి తోడ్పడింది. మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ప్రభుత్వ పారదర్శకత విధానాలతో అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తాం. హైదరాబాద్‌లో పని చేయనున్న ఎలీ లిల్లీ ఉద్యోగులు.. ఇప్పుడు మా కుటుంబ సభ్యులు అయ్యారు. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ హెల్త్‌కేర్ భవిష్యత్తును తీర్చిదిద్దనున్నారు. మీ సహకారంతో, తెలంగాణను ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. కొత్త ఆవిష్కరణలు చేద్దాం, ప్రజల జీవితాలను మారుద్దామని' సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కాళేశ్వరం దోషి... కేసీఆరే

**కుండబద్దలు కొట్టిన పీసీఘోష్ కమిటీ**

**పెరిగిన ఖర్చు.. ప్రజా ధనం వృథా..**



**హైదరాబాద్, ఆగస్టు 4:**:కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని అందుకు మాజీ సీఎం కేసీఆర్ జవాబుదారు అని ప్రాజెక్టు మీద నియమించిన పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది. మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్ లతో పాటు పలువురు ఐఏఎస్ అధికారులు, ఇంజినీర్లను విచారించిన ఘోష్ కమిషన్ దాదాపు 700 పేజీల నివేదికను కొన్ని రోజులకిందట ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను అధ్యయనం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్లాన్, నిర్వహణ, ఆపరేషన్ సహా అందులో జరిగిన అవకతవకలకు మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా జవాబుదారీ అని పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో వెల్లడైనట్లు ఐఏఎస్ అధికారుల కమిటీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.ఉన్నత స్థాయి వర్గాల ప్రకారం.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని క్యాబినెట్ ఆమోదం లేకుండా చేపట్టారని నివేదికలో ఉంది. అప్పటి నీటిపారుదల మంత్రి హరీష్ రావు, అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌లు సైతం దీనికి బాధ్యులు అని కాళేశ్వరం కమిషన్ నివేదించింది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన పీసీ ఘోష్ కమిషన్‌ను ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టించినందుకు, వారికి తప్పుడు నివేదనలు ఇచ్చినందుకు ఆరుగురు నీటిపారుదల ఇంజనీర్లపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కూడా తమ నివేదికలో కమిషన్ సిఫార్సు చేసింది. ఇటీవల ఏసీబీకి దొరికిపోయిన అప్పటి ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావు, కేంద్ర జల కమిషన్‌కు వాస్తవాలకు బదులుగా, అసత్యాలను తెలిపారని కమిషన్ నివేదిక పేర్కొన్నట్లు అధికారుల కమిటీ తెలిపిందిచే తెలంగాణ కేబినెట్ భేటీలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై సమగ్రంగా చర్చ జరగనుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక, ఆ రిపోర్టు క్షుణ్ణంగా పరిశీలించి ముఖ్యమైన సిఫార్సులను మంత్రివర్గం ముందు ఉంచేందుకు ప్రభుత్వం ఇదివరకే ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రాజెక్టులో రాజకీయ ప్రభావం, వ్యక్తిగత నిర్ణయాలు ప్రభావం చూపడంతో అనేక లోపాలు జరిగాయని కమిటీ పలు అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం నాడు కమిటీలోని అధికారులు, తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు, నీటిపారుదల ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, జీఏడీ ఇన్‌ఛార్జి ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతితో ప్రత్యేకంగా భేటీ అయ్యి పీసీ ఘోష్ కమిషన్ నివేదికలోని అంశాలపై చర్చించారు.మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుకు అదే కారణం..అటు రాజకీయంగా వ్యక్తిగత నిర్ణయాలు, ఇటు నిర్మాణ సంస్థతో ప్రాజెక్టు అధికారులు కుమ్మక్కు కావడంతో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జాధనం దుర్వినియోగమైందని కమిషన్ పేర్కొనట్లు సమాచారం. బ్యారేజీలను నీటి నిల్వ వ్యవస్థలుగా కాకుండా తక్కువ హెడ్ డైవర్షన్ నిర్మాణాలుగా రూపొందించారు, కానీ పంప్ హౌస్‌ల ద్వారా లిఫ్టింగ్ కోసం బ్యారేజీలలో నీటిని పూర్తి సామర్థ్యం వరకు నిరంతరం నింపాలని కేసీఆర్ ఆదేశించారని విచారణ కమిషన్ గుర్తించింది. అందువల్లే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయని అభిప్రాయపడింది. అప్పటి కేబినెట్ అనుమతి లేకున్నా తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని బ్యారేజీల నిర్మాణ స్థలాన్ని మార్చేశారు. అంచనాల సవరింపులో అవకతవకలు, నిపుణుల కమిటీ నివేదికను పక్కనపెట్టడం, డిజైన్లలో లోపాలు, నాణ్యతా పరమైన తనిఖీలు లేకపోవడం లాంటి అనేక అంశాలను కమిషన్ ప్రస్తావించినట్లు తెలిసింది. ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ నిధులు విడుదల చేయడాన్ని కమిషన్ తప్పుపట్టింది. అప్పటి నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, ప్రాజెక్టును పర్యవేక్షించిన సీఎంవో కార్యదర్శి, ఐఏఎస్ స్మితా సభర్వాల్‌తో పాటు మాజీ ఈఎన్సీలు మురళీధర్, నాగేందర్‌రావు, నల్లా వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డి, మాజీ సీఈలు బసవరాజు, చంద్రశేఖర్.. ఈఎన్సీలు టి.శ్రీనివాస్, హరిరాం, సీఈలు సుధాకర్‌రెడ్డి, ప్రమీల తదితరుల పాత్ర గురించి కాళేశ్వరం కమిషన్ తమ నివేదికలో ప్రస్తావించింది. డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ కింద వాప్కోస్ సంస్థకు ఇచ్చిన రూ.6.77 కోట్లను తిరిగి వసూలు చేయాలని సైతం పీసీ ఘోష్ కమిషన్ సూచించినట్లు ప్రచారం జరుగుతోంది.

## తెలంగాణ రాష్ట్రంలో 2.5 కోట్ల మందికి డిజిటల్ హెల్త్ కార్డులు.!




**హైదరాబాద్:** ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ జారీలో వేగం పెంచిన ప్రభుత్వం ఇప్పటికే 68 లక్షల మంది హెల్త్ రికార్డులు డిజిటలైజేషన్. పాత రిపోర్టులు డిజిటల్ గా చూసుకునే వెసులుబాటు 36 లక్షల అకౌంట్స్తో హైదరాబాద్ జిల్లా టాప్.రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ కార్డుల జారీ వేగంగా కొనసాగుతున్నది. కేంద్రం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ అభా, ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో 2.50 కోట్ల మంది డిజిటల్ హెల్త్ కార్డులు పొందారు. వీరిలో 68 లక్షల మంది తమ హెల్త్ రిపోర్టులను అభాతో అనుసంధానం చేసుకున్నారు. ఒక్క జులై నెలలోనే 2.36 లక్షల మంది తమ హెల్త్ రికార్డులను డిజిటల్‌గా లింక్ చేసుకోవడం విశేషం. హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసి మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ ను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద తీసుకొచ్చింది. మెడికల్ కాలేజీలు, అనుబంధ ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ, ఎమర్జెన్సీ పేషెంట్లకు అభా ఐడీ తప్పనిసరి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు నేషనల్ మెడికల్ కమిషన్ ఎన్ఎంసీ, ఇటీవలే ఆదేశించింది.

**14 అంకెల యూనిక్ ఐడీతో హెల్త్ రికార్డులు...**

ఆధార్ నంబర్, డ్రైవింగ్ లైసెన్స్ ద్వారా అభా కార్డును పొందొచ్చు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అభా ఐడీని జనరేట్ చేసి ఇస్తారు. లేదంటే పేషెంట్లే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అధికారిక వెబ్?సైట్? %ఖఎసఎ.స్త్రశీజ.ఱఅ% లోకి వెళ్లి కార్డ్ పొందొచ్చు. అభా కార్డుకు 14 అంకెల యూనిక్నంబర్ కేటాయించబడుతుంది. ఈ నంబర్‌తో ఆరోగ్య సమస్యలు, ల్యాబ్ రిపోర్టులు, మందుల వివరాలు వంటి మెడికల్ రికార్డులను డిజిటల్‌గా నమోదు చేయవచ్చు. పేషెంట్ హెల్త్ హిస్టరీ మొత్తం ఈ అభా అకౌంట్ లో నిక్షిప్తమై ఉంటుంది.ఒకసారి అకౌంట్ ఓపెన్ చేస్తే, పేషెంట్ ఏ ఆసుపత్రికి వెళ్లారు, గతంలో ఎక్కడ చికిత్స తీసుకున్నారు, ఏ మందులు వాడారు, ఏ పరీక్షలు చేయించుకున్నారు వంటి వివరాలు ఈ అకౌంట్ లో నమోదవుతాయి. దీనివల్ల డాక్టర్లు పేషెంట్ సమస్యను త్వరగా అర్థం చేసుకొని చికిత్స అందించడం సులభమవుతుంది. క్యూలైన్ ఇబ్బందులు లేకుండా, అభా కార్డ్ ద్వారా పేషెంట్లకు మరో వెలుసుబాటు కూడా ఉంది. అభా అకౌంట్ ఉంటే ఓపీ రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. అభా యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకొని, ఆసుపత్రిలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే టోకెన్ పొందవచ్చు. ఇంటి నుంచే టోకెన్ జనరేట్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంది. గతంలో ఓపీ రిజిస్ట్రేషన్‌కు గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు టోకెన్ నంబర్ చెబితే క్షణాల్లో ఓపీ స్లిప్ అందుతుంది. దీనివల్ల రోగులు క్యూలో వేచి ఉండకుండా నేరుగా డాక్టర్ వద్దకు వెళ్లవచ్చు. స్మార్ట్‌ఫోన్ ఉన్నవారు ఈ యాప్ ద్వారా సేవలు పొందితే సిబ్బందిపై భారం కూడా తగ్గుతుంది.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై బిజెపి పూర్తి మద్దతు..

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు**

**బిసిలకు 42 శాతం బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10 శాతం ఇస్తామని చెప్పలేదు**

**ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆగ్రహం**



పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

**హైదరాబాద్ ఆగస్టు 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలకు 42 శాతం బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10 శాతం ఇస్తామని చెప్పలేదని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసిలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పాలని డిమాండ్ చేశారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బిజెపి పూర్తి మద్దతిస్తుందని తెలియజేశారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. బిజెపి అడ్డుకుంటోందని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ను బిసిలు నమ్మరని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని, స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే

## అతి త్వరలో అరెస్ట్ కాబోతున్నా..

**రంగంలోకి కేసీఆర్**

**3 గంటలుగా చర్చ**



**హైదరాబాద్, ఆగస్టు 4:** కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు కేబినెట్ ముందుకు రానున్న సమయంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రంగంలోకి దిగారు. పార్టీ ముఖ్య నేతలతో ఫామ్ హౌస్ లో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి వంటి నేత నేతలు ఫామ్ హౌస్ లో ఉన్నారు. వారితో కేటీఆర్ రెండు, మూడు గంటల పాటు విస్తతంగా చర్చలు జరిపారు. కాళేశ్వరం రిపోర్టులో ప్ధానంగా కేసీఆర్ తప్పులు చేశారన్న రిపోర్టు వచ్చిందన్న ప్రచారం జరుగుతూతూండటంతో తదుపరి తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలపై చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణకు తలమానికంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని.. అన్ని నిబంధనల ప్రకారమే జరిగినా చట్టబద్ధత లేని కమిటీని నియమించి కేసీఆర్ ను టార్గెట్ చేసే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అనుమానిస్తున్నర్నా. కాళేశ్వరం ప్రాజెక్టు అనేది మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని కానీ కాంగ్రెస్ పార్టీ మొత్తం కాళేశ్వరం కూలిపోయిందన్న ప్రచారాన్ని విస్తృతంగా చేస్తోందని కేసీఆర్ భావిస్తున్నారు. అందుకే కాంగ్రెస్ కుట్రలను రాజకీయందా ఎదుర్కోవాల్సి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కష్టంగా మారిందని అందుకే కాళేశ్వరం నివేదిక పేరుతో హడావుడి చేస్తున్నారన్న అభిప్రాయాన్ని కేసీఆర్ వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టు కేబినెట్ ముందుకు రాక ముందే మీడియాలో ప్రచారం కావడంపై కుట్ర ఉందని కేసీఆర్ అనుమానిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలపై తప్పుడు ప్రచారం చేసేందుకే కమిటీ రిపోర్టును లీక్ చేశారన్న అభిప్రాయం వినిపస్తోంది. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ పై కుట్రలు చేస్తున్నారని.. ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ పార్టీ నేతలుక సూచించారు. కాళేశ్వరం నుంచి లక్ష ఎకరాలకు నీళ్లిచ్చామని ప్రజలు ఈ అంశాలను మర్చిపోరని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలకు మాజీ సీఎం కేసీఆర్ జవాబుదారు అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది. కేసీఆర్ మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్ కూ బాధ్యత ఉందని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని క్యాబినెట్ ఆమోదం లేకుండా చేపట్టారని ... అప్పటి నీటిపారుదల మంత్రి హరీష్ రావు, అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌లు సైతం దీనికి బాధ్యులు అని కాళేశ్వరం కమిషన్ నివేదించింది.

# సంపాదకీయం

## భారత జాతీయోద్యమ పిత

బాలగంగాధర తిలక్ (జూలై 23, 1856 – ఆగష్టు 1, 1920) స్వరాజ్య పోరాటంలో పాల్గొన్న తొలితరం త్యగమూర్తులతో బాలగంగాధర తిలక్ అగ్రగణ్యులు. ఆయనను భారత జాతీయోద్యమ పితగా పేర్కొంటారు. తిలక్ జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో ఆయన పాత్ర మరిచి పోలేనిది. భరత జాతిని స్వాతంత్ర్య సమరోత్సాహంతో జాగృత మొనర్చిన మహానేత లోకమాన్య తిలక్. అందుకే ఆయనను భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూల కారకుడుగా భావిస్తారు. బాలగంగాధర తిలక్ 1856 జూలై 23వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని రత్నగిరిలో మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు, ఉపాధ్యాయుడు. బాల్యంలో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణిత శాస్త్రంలో విశేష ప్రతిభ కనబరచేవారు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటి తనం ఆయన సహజ గుణం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్య నభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకరు. ఆంగ్ల విద్యను అందుకున్న తొలి తరం భారతీయులలో అగ్రగణ్యులు. ఆంగ్ల విద్య ప్రభావంతో భారతీయులు అనుభవిస్తున్న బానిసత్వం గురించి తెలుసుకున్న వర్గంలో కూడా తిలక్ అగ్రగణ్యులే. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు అతను తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకు వచ్చింది. ఆయన అక్కడ ఆంగ్లో–వెర్నాక్యులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్య సించారు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే అతను తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయారు. మెట్రిక్యు లేషన్ చదువు తున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక అతను దక్కన్ కళాశాలలో చేరారు. 1877లో అతను గణిత శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో పట్టభద్రుడయ్యారు. ఆ తర్వాత తన చదువును కొనసాగించి ఎల్ ఎల్ బి పట్టా కూడా పొందారు. తిలక్ 1890లో కాంగ్రెస్ లో చేరారు. కానీ త్వరలోనే కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని అతను నమ్మారు. అప్పటి వరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరి వారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాల గురించి మెతక వైఖరి తో చర్చించడానికే పరిమితం అయ్యేది. మితవాదుల ధోరణి సమ్మతంగా ఉండేది కాదు. విన్నపాలు, వినతులు వలస ప్రభుత్వాన్ని లొంగదీయ లేవని తిలక్ సిద్ధాంతం. దాదాభాయ్ నౌరోజీ అంటే ఎంతో గౌరవం. భారత పేదరికం బ్రిటిష్ పుణ్యమేనన్న నౌరోజీ సిద్ధాంతాన్ని సమర్థించడమే కాకుండా, తన పత్రికలో ఎంతో ప్రాచుర్యం కల్పించారు. అలాగే గోఖలే చాలా అంశాలలో తిలక్ కు విభేదాలు ఉండేవి. కాంగ్రెస్ నేతల విధానాలపై తిలక్ ఘాటైన విమర్శలు చేశారు: “మీరు సంవత్సరాని కొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు.” అని, “అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్‌స్టిట్యూషన్)” అన్నారు. కాంగ్రెస్ సమావేశాలను 3–డే తమాషాగా అభివర్ణించారు. “స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను.” అని తీర్మానించారు. 1889లో బొంబాయి కాంగ్రెస్ మహాసభకు ప్రతినిధిగా హాజరైన తిలక్ అక్కడనే లాలాలజ్‌పత్ రాయ్, బిపిన్‌చంద్ర పాల్‌ను కలుసుకున్నారు. ఆ ముగ్గురు మహా నేతలు భారతదేశ చరిత్రలో లాల్–బాల్–పాల్‌గా ప్రసిద్ధులైనారు. వారితోనే కాంగ్రెస్‌లో అతివాదుల శకం ప్రారంభమైంది. 1907లో మహారాష్ట్ర లోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోగా, మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టు కున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్, ఆయన మద్దతు దారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటైనారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్య విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అది భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అగౌరవ పరచి భారతీయ విద్యార్థులను చిన్న బుచ్చే విధంగా ఉందని, ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం ఆయనది. ప్రతి భారతీయునికి భారతీయ సంస్కృతి గురించి, భారత దేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అదే ఆశయంతో అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి “దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ”ని స్థాపించారు. తర్వాత తాను నడిపిన పత్రికలు “మరాఠా (ఆంగ్ల పత్రిక)”, “కేసరి (మరాఠీ పత్రిక)” లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశారు. బాల్య వివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించారు. జాతీయ స్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలి పెట్టలేదు. మొట్టమొదటి సారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం మొదలు పెట్టారు. తన పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో ఆయనకు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదల య్యాక అతను స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆయనకు ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే అతను “గీతారహస్యం” అనే పుస్తకం రాశారు. తిలక్ చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని ఆయన అభిప్రాయం. భగవద్గీతపై ఆయన రచించిన భాష్యం–856 పేజీల గీతా రహస్యం అనే ఉద్గ్రంథం మొదటి కూర్పు ఆరు వేల ప్రతులు ఒక పక్షంలోనే అమ్ముడు పోయాయంటే అది ఎంత ప్రజాభిమానమైన గ్రంథమో స్పష్టం అవుతున్నది. అన్ని భారతీయ భాషల్లో దాని అనువాదాలు వెలువడ్డాయి. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్‌ని స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్య భారత దేశంలో గ్రామ గ్రామాన తిరిగారు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్‌లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొన సాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో ఆయన లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు “బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారత దేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచ డానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్ని వ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేయగా, ఆ ప్రకటన స్పష్టంగా లేక పోవడంతో, తిలక్ విభేదించగా, ఇద్దరు నాయకులదీ చెరొక దారి కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడి పోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. అందుకే 1920లో ఆగస్టు 1వ తేదీన తిలక్ మరణం తో జాతీయోద్యమం చుక్కాని లేని నావ అవుతుందని చాలా మంది భయపడ్డారు.

# వారసత్వంలో ప్రాచీన సాంస్కృతికం

### -నేతన్నలను వెలుగులోకి తెచ్చిన కవులు, రచయితలు
### -దేశంలో రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత



**ఆగస్టు 04:**భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యధలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని ‘ముత్యాల పందిరి’ నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే ‘మల్లేశం’ సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. ‘సచ్చేదాక సగం గుంత%ౌ% సచ్చినంక నిండు గుంత’ వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. ‘కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం సడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన’ అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

**రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**

దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాలం చెల్లిన రంగంగా భావిస్తూ%ౌ%వాటి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఈ రంగం నానాటికీ క్షీణదశకు చేరుకుంటోంది. ఈ క్రమంలోనే చేనేత కార్మికుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అధికశాతం చేనేత కార్మికులు తమ నివాసాల్లోనో, చేనేత సహకార సంఘాల్లోనో పనిచేస్తున్నారు. చేనేత రంగ విశిష్టతను తెలియజేస్తూ%ౌ%ప్రతి యేడాది ఆగస్టు 7న ‘జాతీయ చేనేత దినోత్సవం’ జరుపుతున్నారు. 1905లో కలకత్తాలో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. ‘చేనేతకు మద్దతు ఇవ్వండి, మన సంప్రదాయాన్ని కాపాడండి’ అనే థీమ్‌తో గతేడాది ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు ‘సంత్‌కబీర్’ అవార్డులను అందిస్తున్నారు. ఒకవైపు సింథటిక్ బట్టలు ఆధునిక వస్త్ర పరిశ్రమను ఆక్రమించుకుంటున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మన చేనేత వారసత్వాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రభుత్వాలు ఎంతవరకు పరిరక్షిస్తున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది.

**చేనేత రంగంలో బలపడాలి**

వాస్తవానికి, చేనేత రంగంలో బలపడాలంటే అరకొర ప్రోత్సాహకాల వల్లనో, జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల వల్లనో అయ్యేపని కాదు. సగటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ రంగం నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో బందీగా వుంది. ఈ గుత్తాధిపత్యమే నేతన్నల జీవితాలను బలి తీసుకుంటోంది. ఈ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాలి. చేనేత కార్మికుల పొట్ట నింపేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. చేనేతకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. కానీ, ‘పుండు ఒక చోట అయితే%ౌ% మందు మరోచోట రాస్తున్నారు’ ఈ వైఖరి సరైంది కాదు. బనారసి పట్టు చీరల నుంచి పష్మినా శాలువాల వరకూ గొప్ప వైవిధ్యం వుంది మన చేనేత ఉత్పత్తుల్లో. ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాలి. ప్రభుత్వాల దృష్టి మారాలి. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా బట్టల తయారీకి అవసరమైన నూలు రాయితీతో అందించడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. తద్వారా కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాలి.

# ఐదు రాష్ట్రాలు బాగుపడేది ఎప్పుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:**బీమార్.. లేదా బీమారీ.. ఈ పదం ఎక్కువగా తెలంగాణలో వాడతారు. ఉర్దూ పదమైన బీమార్ అంటే.. రోగం అని అర్థం. కరలా, ఇతర వ్యాధులు ప్రబలిన సమయంలో దీనిని ఎక్కువగా వాడారు. అయితే ఇప్పుడు ఉత్తరాదికి చెందిన మూడు ఉమ్మడి రాష్ట్రాలను బీమార్ రాష్ట్రాలుగా పిలుస్తున్నారు. బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు రాజకీయంగా దేశాన్ని శాసించే స్థాయిలో ఉన్నప్పటికీ, ఆర్థిక, సామాజిక పురోగతిలో వెనుకబడి ఉన్నాయి. అందుకే ఈ రాష్ట్రాలను ఆర్థికవేత్తలు (బీమార్ = అనారోగ్యం) రాష్ట్రాలుగా పేర్కొంటారు, ఇది వీటి అభివృద్ధి స్థాయిని సూచిస్తుంది. బీమార్ రాష్ట్రాలు జనాభా పరంగా దేశంలోనే అత్యధిక భాగాన్ని కలిగి ఉన్నాయి, కానీ ఆర్థిక సూచికల్లో వెనుకబడి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో పేదరికం, నిరుద్యోగం, పోషకాహార లోపం వంటి సమస్యలు ఇప్పటికీ ప్రబలంగా ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అభివృద్ధి అంతరం ఎక్కువగా ఉంది. పట్టణ కేంద్రాలలో కొంత మెరుగైన సౌకర్యాలు ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు ఇప్పటికీ విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ రాష్ట్రాలలో పారిశ్రామికీకరణ స్థాయి తక్కువగా ఉంది. ఈ కారణంగా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పరిమితం, యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోంది. ఈ రాష్ట్రాలలో మానవాభివృద్ధి సూచిక దేశ సగటు కంటే తక్కువగా ఉంది. బీమార్ రాష్ట్రాలు ఎందుకు ఇప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి? దీనికి చారిత్రక, రాజకీయ, మరియు సామాజిక కారణాలు ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం ఈ రాష్ట్రాలలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పరిమితంగా ఉండటం వల్ల పారిశ్రామికీకరణ వెనుకబడింది. బ్రిటిష్ పాలనలో కూడా ఈ ప్రాంతాలు పెద్దగా అభివృద్ధి చెందలేదు. ఈ రాష్ట్రాలలో గత కొన్ని దశాబ్దాలలో రాజకీయ అస్థిరత, అవినీతి, స్వలాభాపేక్షలు అభివృద్ధి పథకాల అమలును దెబ్బతీశాయి. అధిక జనాభా వృద్ధి రేటు వల్ల విద్య, ఆరోగ్యం, ఉద్యోగ అవకాశాలు అందించడంలో ప్రభుత్వాలు తడబడుతున్నాయి. ఈ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి ఉంది, కానీ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగునీటి సౌకర్యాల కొరత వల్ల ఉత్పాదకత తక్కువగా ఉంది. ఈ బీమార్ రాష్ట్రాల నుంచి దక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు వలసలు గణనీయంగా పెరిగాయి. ఈ వలసలకు ఆర్థిక పరిస్థితి ఒక కీలక కారణం. దక్షిణ రాష్ట్రాలలో ఐటీ, తయారీ, సేవా రంగాలలో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు యువతను ఆకర్షిస్తున్నాయి. దక్షిణ రాష్ట్రాలలో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు బీమార్ రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇది కుటుంబాలను వలసకు ప్రోత్సహిస్తోంది. దక్షిణ రాష్ట్రాలలో సామాజిక, రాజకీయ స్థిరత్వం, మహిళల భద్రత, మత సామరస్యం వంటి అంశాలు వలసలకు ఆకర్షణీయంగా ఉన్నాయి.

# 15 నుంచి అమల్లోకి ఫాస్టాగ్ ఇయర్లీ

**ముంబై, ఆగస్టు 4:**నేషనల్ హైవేలపై జర్నీ చేయాలంటే టోల్ ఫీజు చెల్లించాల్సిందే. టోల్ ఫీజ్ కట్టకుండా జర్నీ చేయలేం. అయితే గతంలో టోల్ గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో కేంద్రం ఫాస్టాగ్ ఆప్షన్ తీసుకొచ్చింది. ఫాస్టాగ్ ఉంటే చాలు.. టోల్ గేట్ల దగ్గర ఎక్కువసేపు ఆగాల్సిన అవసరం లేకుండా రయ్ మని వెళ్లొచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ స్కీమ్‌లో కేంద్రం ఎన్నో మార్పులు చేసింది. ఫాస్టాగ్ యాన్యువల్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఆగస్టు 15 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. అయితే పాస్ తీసుకునే ముందు మీరు దానికి అర్హులా..? కాదా అనే విషయం తెలుసుకోవాలి. మీరు ఈ పాస్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు లేదా ఇప్పటికే ఉన్న ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. కానీ మీ వాహనం VAHAN డేటాబేస్‌లో చెల్లుబాటులో ఉండాలి. ఫాస్టాగ్ స్టిక్కర్‌ను వాహనం యొక్క విండ్‌షీల్డ్‌పై అతికించాలి. వాహనం యొక్క




రిజిస్ట్రేషన్ నంబర్ బ్లాక్‌లిస్ట్‌లో ఉండకూడదు వంటి కొన్ని షరతులు ఉన్నాయి. ఫాస్టాగ్‌లో ఛాసిస్ నంబర్ మాత్రమే నమోదు చేస్తే.. దానిపై వార్షిక పాస్ ఇవ్వరు. దీని కోసం మీరు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్‌ను అప్‌డేట్ చేయించాలి. ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్ వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే చెల్లుతుంది. ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేసే ముందు %వాూనాూచీ% డేటాబేస్‌తో కన్ఫార్మ్ చేసుకుంటారు. ఒకవేళ వాణిజ్య వాహనం ఈ పాస్‌ను ఉపయోగిస్తే.. అది ఎటువంటి నోటీసు లేకుండా వెంటనే రద్దు చేయబడుతుంది. ఈ పాస్ జాతీయ రహదారి, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే యొక్క టోల్ ప్లాజాలలో మాత్రమే చెల్లుతుంది. మీరు రాష్ట్ర రహదారి లేదా స్థానిక సంస్థ నిర్వహించే ఎక్స్‌ప్రెస్‌వే టోల్‌లో దీనిని ఉపయోగించలేరు. లేదు. ఈ పాస్ ట్రాన్స్‌ఫర్ అవ్వదు. ట్యాగ్ అతికించిన వాహనానికి మాత్రమే చెల్లుతుంది. పాస్‌ను ఇతర వాహనంలో ఉపయోగిస్తే వెంటనే రద్దు చేస్తారు. పేమెంట్ కట్టాక.. రెండు గంటల్లోపు పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లు నేషనల్ హైవేలపై ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులు.. (ఏది ముందుగా పూర్తయితే అది) ఉచితంగా ప్రయాణించడానికి అనుమతిస్తుంది. పరిమితి చేరుకున్న తర్వాత.. పాస్ సాధారణ ఫాస్ట్‌ట్యాగ్‌గా మారుతుంది

### సనాతన బానిసత్వాన్ని అంతం చేయగల
# ఏకైక ఆయుధం విద్య మాత్రమే
### ప్రముఖ నటుడు రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్

**చెన్నయ్ ఆగస్టు 4:**నియంతృత్వాన్ని, సనాతన బానిసత్వాన్ని అంతం చేయగల ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మైయమ్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ అన్నారు. సినీ నటుడు సూర్య కు ఎడ్యుకేషన్ చారిటీ అయిన అగరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరే ఆయుధాన్ని చేతిలోకి తీసుకోకుండా కేవలం విద్యను మాత్రమే గట్టిగా పట్టుకోవాలని కమల్ హాసన్ సూచించారు. విద్య లేకుండా మనం గెలవలేమని, బహుసంఖ్యాక మూరు?లు (మూదర్గల్) మనలను ఓడించగలరని వ్యాఖ్యానించారు. అందుకే మనం విద్యను గట్టిగా పట్టుకోవాలని అన్నారు. విద్యా వ్యవస్థలు, సామాజిక సాధికారతపై ప్రభుత్వం పెట్టుబడులు పెట్టాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ఇక 2017 నుంచి అమల్లో ఉన్న ‘నీట్’ విధానాన్ని కమల్ హాసన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల వైద్య విద్య కలలను నాశనం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక సేవ అనేది ఒక



ముళ్ల కిరీటమని అన్నారు. సినిమాలో మంచి నటనకు కిరీటం లభిస్తుందని, సామాజిక సేవకు మాత్రం ముళ్ల కిరీటం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఆ ముళ్ల కిరీటాన్ని ధరించడానికి బలమైన హృదయం కావాలని కమల్ హాసన్ అన్నారు. సామాజిక సేవను ఎవరూ మన కోసం చేయరని, మనమే చేయాలని సూచించారు. నాయకత్వం అంటే ఒక స్థానంలో కూర్చుని పాలించడం కాదని, సమాజంలో కనిపించకుండా సేవ చేయడమని కమల్ హాసన్ అన్నారు.

# తీగలాగితే...

**బెంగళూరు, ఆగస్టు 4:**పక్షం రోజులుగా వార్తల్లో నిత్యం వినిపిస్తున్న పేరు ధర్మస్థల.. పరమ శివుడు మంజునాథుడిగా కొలువై ఉన్న పవిత్ర క్షేత్రం అది. కానీ, అక్కడ గతంలో పనిచేసిన ఓ పారిశుధ్య కార్మికుడు తాజాగా బయట పెట్టిన అపవిత్ర పనులు చర్చనీయాంశమయ్యాయి. వాటిపైనే పోలీసులు విచారణ జరుపుతున్నారు. కర్నాటక ప్రభుత్వం కూడా సిట్ ఏర్పాటు చేసింది. తాజాగా ఈకేసులో లభించిన ఆధారాలు ఇప్పుడు కీలకంగా మారాయి..కర్ణాటకలోని ధర్మస్థల, ఒక పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ప్రదేశం, ఇప్పుడు దారుణమైన నేరాల కేంద్రబిందువుగా మారింది. ఈ ప్రాంతంలో యువతులపై జరిగిన అత్యాచారాలు, హత్యలను మాజీ పారిశుధ్య కార్మికుడు బయటపెట్టాడు. అతడు పోలీసులకు చేసిన ఫిర్యాదు దిగ్భ్రాంతికర విషయాలను బయటపెట్టింది. ఈ పుణ్యక్షేత్రం నీడలో జరుగుతున్న నేరాలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. యువతులు, స్థానిక మహిళలు అత్యాచారానికి గురై, ఆ తర్వాత హత్య చేయబడి, ఆధారాలను దాచిపెట్టే క్రూరత్వం ఈ కేసులో బహిర్గతమైంది. ఈ కేసు బయటకు రావడానికి కారణం ఒక మాజీ పారిశుధ్య కార్మికుడి ధైర్యం. అతని ఫిర్యాదు దర్యాప్తును ప్రారంభించింది, దీనితో ధర్మస్థలలో దాగిన భయంకర నిజాలు బహిర్గతమయ్యాయి. ధర్మస్థల కేసు సమాజంలో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. పుణ్యక్షేత్రాల వంటి ‘పవిత్ర’ ప్రదేశాల్లో కూడా ఇటువంటి నేరాలు జరగడం రక్షణలో లోపాలను బట్టబయలు చేస్తుంది. న్యాయవ్యవస్థ ఈ కేసులో ఎలా స్పందిస్తుంది? బాధితులకు న్యాయం జరుగుతుందా? ఇవి ప్రస్తుతం కీలకమైన ప్రశ్నలు.

# జూబ్లీహిల్స్ కోసం గులాబీ వ్యూహాలు




**హైదరాబాద్, ఆగస్టు 4**: త్వరలో ఉప ఎన్నిక జరిగే జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటు కావడంతో ప్రతిష్టాత్మకంగా మారింది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేందుకు గులాబీ పార్టీ తన వ్యూహాలకు పదును పెట్టాల్సి ఉంటుంది. ఇక్కడి నుంచి 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో గణనీయంగా సీట్లు గెలవడంతో గులాబీ పార్టీకి రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలవడం అనివార్యంగా మారినట్లుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న ఆరు డివిజన్లు ఉన్నాయి. వాటిలో రహ్మత్ నగర్, వెంగళరావు నగర్, షేక్‌పేట, బోరబండ, యూసుఫ్ గూడ, ఎర్రగడ్డలున్నాయి. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ ఓటర్లున్నారు. వారే విజయావకా శాలను ప్రభావితం చేస్తారని గత ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే తెలుస్తోంది. దాదాపుగా 32 శాతానికి పైగా వారు న్నారు. 2014 ఎన్నికల్లో ఎంఐఎం తరుపున పోటీ చేసిన నవీన్ యాదవ్ 41,656 ఓట్లు సాధించారు. దాదాపుగా 25.19శాతం ఓట్లను పొంది రెండో స్థానంలో నిలిచారు.ఎం ఐఎం పార్టీ 2009 అసెంబ్లీ ఎన్నికల్లో 23.96 శాతం, 2014 పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 19.6 శాతం ఓట్లను పొందింది. దీని తో రాబోయే ఉప ఎన్నికల్లో గెలిచేందుకు ముస్లిం ఓటర్లు కీలకం కావడంతో బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఆ ఓట్లపైన దృష్టి సారించింది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన అజారుద్దీన్‌కు 1,64,212 ఓట్లు వచ్చా యి. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం పైన దృష్టి పెట్టింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్నారు. సభలు, సమావేశాలను నిర్వహి స్తున్నారు. ఇటు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రణాళికలు రచిస్తోంది. ఎమ్మె ల్సీలు దాసోజు శ్రవణ్ కుమార్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యనేతలు, కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. గులాబీ పార్టీలోని ముస్లిం నేతలకు ఉప ఎన్నికల్లో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ కూడా నియోజకవర్గంలోని ముస్లిం నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, మంత్రి వర్గంలో ముస్లింలకు ప్రాధాన్యత లేదని ప్రసంగాల్లో నేతలు స్ప ష్టం చేస్తున్నారు.కేసీఆర్ హయాంలో ము స్లింల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను వివరిస్తున్నారు. ఇటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లు రెండు ఒక్కటేనని బీఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నా యని గులాబీ నేతలు చెప్తున్నారు.నియోజకవర్గంలో పార్టీ తరుపున అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే పార్టీ అధిష్ఠానం ఓ నిర్ణయానికి వచ్చిందని సమాచారం. అభ్యర్థి ఎంపిక, నియోజకవర్గంలో ప్రజాభిప్రాయం సేకరణ కూడా చేపట్టినట్లుగా పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మాగంటి కుటుంబీకుల నుంచే ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలున్నట్లు కారు పార్టీ వర్గాలు అంటున్నాయి. దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత మాగంటి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో విజయం సాధించడం ద్వారా క్యాడర్‌లో ఉత్సాహం నింపాలని గులాబీ పార్టీ కార్యాచరణ రూపొందించుకుంటోంది. క్షేత్ర స్థాయిలో ఇప్పటికే పార్టీ ముఖ్యులు పర్యటిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల కంటే ముందుగానే ప్రచార కార్యక్రమాలను డివిజన్ల వారీగా ఏర్పాటు చేసే ప్రణాళికలు కారు పార్టీ నేతలు రచిస్తున్నారు. ఇటు కేటీఆర్, హరీశ్ రావులు బై ఎలక్షన్ బాధ్యతలు తీసుకొని నియోజకవర్గంలో విస్తృతంగా పర్య టించేలా కార్యక్రమాలను రూపొందించే పనిలో కారు పార్టీ ఉన్నది. కేసీఆర్ కూడా నియోజకవర్గంలో ఒకటి, రెండు భారీ సభలు నిర్వహించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి.తెలంగాణ భవన్‌లో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశాలు వీలైనన్ని ఎక్కువగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా పార్టీ నేతలు చెప్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశం కేటీఆర్ పాల్గొన్నారు. రాబోయే ఉప ఎన్నికల్లో విజయం సాధించడం ఎంత ముఖ్య మో ఆయన వివరించారు.

## స్పోర్ట్స్ పాలసీతో తెలంగాణ సర్కార్



**హైదరాబాద్, ఆగస్టు 4:**పాత క్రీడావిధానాన్ని సమూలంగా మార్చి.. సరికొత్త స్పోర్ట్స్ పాలసీతో దూసుకెళ్తోంది రేవంత్ సర్కార్.. హైదరాబాద్ HICC వేదికగా జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ ఫస్ట్ ఎడిషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్రీడా విధానం ఆవిష్కృతమైంది. ఒలింపిక్ పతకాలే మన పాలసీ లక్ష్యమని, ఆ విధంగా తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. యువత క్రీడామైదానాల్లో లేకపోవడంతో దేశం చాలా నష్టపోతోందన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియమ్‌ను ప్రస్తావించారు.ఉద్యమంలో ముందుభాగంలో నిలబడి పోరాడిన యువత.. గత ప్రభుత్వ విధానాలు సరిగా లేకపోవడం వల్ల వ్యసనాల బారిన పడిందని ప్రభుత్వం భావిస్తోంది. యువతీయువకుల్లోని బలమైన పోరాట స్ఫూర్తిని క్రీడల వైపు మళ్లించాలన్నది సర్కార్ ఆలోచన. క్రీడా విధానంలో రాజకీయాల జోక్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో పబ్లిక్, ప్రైవేట్ ఉమ్మడి భాగస్వామ్యంతో కొత్త స్పోర్ట్స్ పాలసీని రూపొందించారు. కార్పొరేట్ కంపెనీల్లో సక్సెస్ స్టోరీ ఉన్నవాళ్లు, క్రీడల్లో రాణించి పతకాలు తెచ్చి దేశానికి గర్వకారణంగా నిలబడ్డవాళ్లు పాలసీలో కీలకంగా మారబోతున్నారు.చదువుల్లోనే కాదు, క్రీడల్లో రాణించేవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని, అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్, సిరాజుద్దీన్, నికత్ జరీన్ లాంటి స్పోర్ట్స్ స్టార్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటామని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని రంగాల్లో ప్రపంచంతో పోటీపడుతున్నాం.. క్రీడల విషయంలో మాత్రం ఎందుకు బలహీనంగా ఉన్నాం.. అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలన్నారు. భారత్‌కు బలమైన క్రీడావేదిక కావాలి.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలి అని పిలుపునిచ్చారు

## బీసీ రిజర్వేషన్ బిల్లు అమోదించుకుంటాం

మంత్రి పొన్నం



**కరీంనగర్**:కరీంనగర్ మంకమ్మతోటలో పొన్నం కాంప్లెక్స్ వద్ద నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాప్ కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అందుబాటులో ఉండడానికి క్యాంప్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. అన్ని రకాల అర్జీలు, విజ్ఞాపన పత్రాలు, సీఎం రిలీఫ్ ఫండ్, ఆస్పత్రికి సంబంధించిన సహాయాలు, విద్యార్థులు, మహిళలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. ప్రజాపాలన ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ శాసనసభలు చేసిన చట్టాన్ని గవర్నర్ నుండి రాష్ట్రపతికి పంపించాం. బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ బీసీ నేతలు , అన్ని రాజకీయ పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ఢిల్లీ వెళ్తున్నాం.బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించుకుంటామన్నారు.తెలంగాణ ఉద్యమంలో పార్టీలకతీతంగా ఎలా ఉద్యమం చేశామో..ఇప్పుడు కూడా ప్రభుత్వం తీసుకున్న గొప్ప చారిత్రాత్మక నిర్ణయాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలి. కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి మంత్రులు బీసీ ప్రజాప్రతినిధులు సానుకూలంగా కార్యాచరణ తీసుకోవాలి. ప్రభుత్వ ప్రతిపాదనను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

## కవిత దీక్ష ఆరంభం...



**హైదరాబాద్ ఆగస్టు 4:**బీసీలకు రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాలంటూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నేటి నుంచి నిరాహార దీక్ష ప్రారంభించనున్నారు. ఈ మేరకు పోలీసుల నుంచి అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు. ఈరోజు నుంచి 5,6 తేదీల్లో నిరాహార దీక్ష చేస్తానని కవిత ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తాను ఈ దీక్షను చేపడుతున్నానని కల్వకుంట్ల కవిత తెలిపారు. కవిత నిరాహార దీక్ష ఇందిరాపార్కు వద్ద ఉన్న ధర్నా చౌక్ వద్ద ఈ నిరాహార దీక్షను చేయడానికి కవిత అంతా సిద్ధం చేసుకున్నారు. . కల్వకుంట్ల కవితతో పాటు తెలంగాణ జాగృతికి చెందిన కొందరు నేతలు కూడా ఈ దీక్షకు దిగే అవకాశముంది. వారు మాత్రం రిలే నిరాహార దీక్షలు చేస్తారని, కవిత మాత్రం 72 గంటల పాటు దీక్ష చేస్తారని అంటున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను దీక్ష చేశానని కల్వకుంట్ల కవిత చెబుతున్నారు. అయితే ఈ నిరాహారదీక్ష తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలోనే జరుగుతుండటంతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు మాత్రం ఈ దీక్షకు దూరంగా ఉండనున్నారు. కల్వకుంట్ల కవిత దీక్షకు భారీగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు హాజరయ్యే అవకాశముంది. అందుకే ఇందిరాపార్కు వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోతే తెలంగాణ జాగృతి కార్యాలయంలోనే 72 గంటల పాటు కవిత దీక్షకు దిగే అవకాశముందని కూడా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. బీఆర్ఎస్ కంటే వేగంగా తాను అడుగులు వేస్తూ ప్రతి విషయంలో ముందుండేందుకు కల్వకుంట్ల కవిత ప్రయత్నిస్తున్నారు. కల్వకుంట్ల కవిత దీక్షకు పెద్దగా ప్రభుత్వం నుంచి అభ్యంతరాలు ఉండకపోవచ్చు. ఎందుకంటే బీఆర్ఎస్ లో ఎంత కలహాలు పీక్స్ కు చేరుకుంటే అది తమకు మంచిదని కాంగ్రెస్ ప్రభుత్వం సహజంగానే భావిస్తుంది కనుక.

# ఆ ఇద్దరిపై కీం కర్తవ్యం

**కేబినెట్ లో సుదీర్ఘ చర్చ**

**చర్యలకు కేబినెట్ మొగ్గు**

**హైదరాబాద్, ఆగస్టు 4:**ళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో జరిగిన అక్రమాలు, నిర్మాణ లోపాలు, ఆర్థిక అవకతవకలపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. రెండు షీల్డ్ కవలర్లలో 650 పేజీల నివేదికను కాళేశ్వరం కమిషన్ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో కమిషన్ కీలక విషయాలను ప్రస్థావించింది. ప్రాజెక్ట్ వైఫల్యాని ప్రత్యక్షంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, పరోక్షంగా ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్‌రావును బాధ్యులుగా పేర్కొంది. అంతేకాకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో డిజైన్, ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, ఆపరేషన్, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టం చేసింది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం జరిగిన కేబినెట్ మీటింగ్ ముందుకు తీసుకువచ్చారు. ప్రభుత్వానికి ఘోష్




కమిషన్ ఇచ్చిన నివేదిక సారాంశాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్లానింగ్ నుంచి నిర్మాణం, బ్యారేజ్‌ల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వరకు జరిగిన అవకతవకలు అక్రమాలకు ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా నాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావును బాధ్యుడిగా ఘోష్ నివేదిక ప్రస్తావించినట్టు ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్దని సూచిస్తూ నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చిందని.. కానీ కేసీఆర్ ఉద్దేశపూర్వకంగానే ఆ నివేదికను తొక్కి పెట్టారని ఘోష్ రిపోర్ట్ తేల్చి చెప్పినట్టు మంత్రి ఉత్తమ్ వివరించారు.

## బీసీ ల బిల్లు ను అడ్డుకుంటున్న రామచంద్ర రావు,కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్**:చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలతో ప్రత్యేక రైలు ఢిల్లీ బయలుదేరింది.ఈ ప్రత్యేక రైలు కార్యకర్తలతో కలిసి రైలులో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఇతర ముఖ్య నేతలు ఆలేరు వరకు ప్రయాణం చేసారు. టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీ నేతలంతా ఢిల్లీ వెళ్లి రిజర్వేషన్లు సాధించడానికి ఛలో ఢిల్లీ ప్రత్యేక రైలులో వెళ్ళారు. ప్రత్యేక రైలులో ఎఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఢిల్లీ వెళ్ళారు. నేను మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి ఆలేరు వరకు ప్రయాణం చేశాం. బీసీ ల గొంతు ఐక్యంగా ముందుకు పోవాలి. రాహుల్ గాంధీ బీసీ నినాదం తీసుకున్నారు.. ఆ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం. 1931 లో కుల సర్వే జరిగిన తర్వాత..చరిత్రాత్మక బీసీ కుల గణన ఇప్పుడు జరిగిందని అన్నారు.బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ శాసన సభ లో చట్టం చేయడం జరిగింది. ఆ బిల్లు గవర్నర్ ద్వారా రాష్ట్రపతి దగ్గరకు పంపించడం జరుగుతుంది. బీసీ ల బిల్లు ను రామచంద్ర రావు , కిషన్ రెడ్డి లు అడ్డుకుంటున్నారు. కిషన్ రెడ్డి బీసీ లకు తీరని అన్యాయం చేసేలా వ్యవహరిస్తున్నారు. బీజేపీ బీసీ నేతలకు



దమ్ము లేదా..మంత్రి గా ఉన్న బండి సంజయ్,ఈటెల రాజేందర్ ధర్మపురి అరవింద్ మీరు ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. బీజేపీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్న ఇది మంచి ధోరణి కాదు. రేవంత్ రెడ్డి బీసీ కాకున్నా బీసీ రిజర్వేషన్ల పై చిత్తశుద్ధి తో పని చేస్తున్నారు. ఐదవ తేదీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ఎంపీలు మా నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ లో లేవనెత్తుతున్నారు. 6 వ తేదీ జంతర్ మంతర్ వద్ద ధర్నా లో పాల్గొంటున్నారు. 7 వ తేదీ రాష్ట్రపతి అపాయింట్మెంట్ తీసుకొని వినతిపత్రం సమర్పిస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సంబంధించడానికి మద్దతు తెలపాలని అన్నారు. ..

## ఈసీ మీటింగ్ కు కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 4:**ఢిల్లీలోని నిర్వచన్ సాధన్ ప్రధాన కార్యాలయంలో ఆగస్టు 5 మధ్యాహ్నం 3:00 గంటలకు దేశంలోని రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషన్ సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రతినిధి బృందాన్ని భారత ఎన్నికల కమిషన్ అధికారికంగా ఆహ్వానించింది. ఈ ప్రతినిధి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె. తారకరామారావు నేతృత్వం వహించనున్నారు. కేటీఆర్‌తో పాటు పార్టీ కీలక నేతలు, మాజీ ఎంపీలు బీఆర్ఎస్ ప్రతినిధి బృందంలో ఉండనున్నారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ కి, ఈసీఐ కార్యదర్శి అశ్విని కుమార్ మొహల్ ఒక అధికారిక లేఖలో కోరారు. ఈ ఆహ్వానాన్ని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు కూడా పంపారు. కె.ఆర్. సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు – బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎంపీ – బాల్క సుమన్, మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నేత – ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీలో జరగనున్న ఈ కీలక సమావేశంలో ఎన్నికల సంస్కరణలు, ఇప్పటికే ఈసీఐకి సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చ జరిగే అవకాశముందని మీడియా వర్గాలు భావిస్తున్నాయి.

## ఇది రైతు ప్రభుత్వం కాదు రాక్షస ప్రభుత్వం..

**రాష్ట్రంలో యూరియా కొరతపై కేటీఆర్ ఫైర్**



**హైదరాబాద్ ఆగష్టు 4:**రాష్ట్రంలో యూరియా కొరతపై కేటీఆర్ ఫైర్ ఐనారు . ఇది రైతు ప్రభుత్వం కాదు రాక్షస ప్రభుత్వం..అని ధ్వజమెత్తారు. వర్షాలు కురవడంతో రాష్ట్రంలో వరి నాట్లు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో ఎరువుల కోసం డిమాండ్ పెరుగుతోంది. అవసరమైన యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో యూరియా సంక్షోభం నెలకొంది. ఆగస్టు నెలలోనే సుమారు 4 లక్షల టన్నుల యూరియా కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నట్టుగా అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించాల్సిన ఇటు రా ష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల కష్టాలతో రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు., యూరియా కొరతకు కారణాలు చూపుతూ ఒకరిపై ఒక రు ఆరోపణలు చేసుకుంటూ ఇరు ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయి. ఫలితంగా యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.గత ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. యూరియా, ఎరువుల కొరత రాకుండా కేసీఆర్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా 70 లక్షల మంది రైతులు రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పొలంలో ఉండాల్సిన రైతన్నలు ప్రభుత్వ నిర్వాకం కారణంగా నేడు ఎరువుల దుకాణాల ముందు ఎదురుచూపులు చూస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం



**హైదరాబాద్ ఆగష్టు 4:**జార?ండ్ ముక్తి మోర్చా అధినేత, జార?ండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార?ండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార?ండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (%ు=ా%) స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావం మర్చిపోలేనిదని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కూడా శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార?ండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడంతో రాష్ట్ర ఏర్పాటు కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతర కాలంలో 2022లో జార?ండ్‌లో శిబూ సోరెన్‌ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారు.. వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలి

**ఎంఎల్‌సి కవిత**

**హైదరాబాద్ ఆగష్టు 4:**సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారని, వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలని ఎంఎల్‌సి కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి ఇవాళ చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎంఎల్‌సి కవిత ధర్నా చౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. బిఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ చెప్పినట్టుగా బిసిలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలని, ఆర్థిక అవకాశాలు రావాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కావాలని కోరారు. కానీ తెలంగాణ ప్రభుత్వం బిజెపిపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని కవిత దుయ్యబట్టారు. ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

## ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని:**2025-2026 వ విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీపీ, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు బాలుర నుండి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సోమవారం తెలిపారు. ఈ నెల 6న బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 9 గంటల నుండి ఎంపీసీ విభాగంలో, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. 2025 మార్చిలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ వచ్చేటువంటి విద్యార్థులు తప్పనిసరిగా తమ యొక్క ఒరిజినల్ విద్యార్హత పత్రాలు ( టిసి, మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్, 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు) వెంట తీసుకురావాలని ఆయన సూచించారు.

## అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందు బీఆర్ఎస్) ఎమ్మెల్యేలు మెరుపు ధర్నా

**హైదరాబాద్ ఆగష్టు 4:** అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందు బీఆర్ఎస్ (ఎమ్మెల్యేలు మెరుపు ధర్నా నిర్వహించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని నినాదాలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును త్వరతగతిన నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలవడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం శాసనసభ కార్యాలయానికి వెళ్లింది. అయితే స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయాలని నినానాదాలు చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

# టార్గెట్ జగదీశ్వర్ రెడ్డి...

**నల్గొండ, ఆగస్టు4:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డైరెక్ట్ గా బీఆర్ఎస్ నేతలపై మాటల దాడికి దిగారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిపై నేరుగా ఆమె ఆరోపణలు చేయడం చూస్తుంటే ఆమె పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయాలని కోరుకుంటున్నట్లు కనపడుతుంది. జగదీశ్వర్ రెడ్డిని లిల్లీపుట్ గా అభివర్ణిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు కారు పార్టీలో కలకలం రేపాయి. ఎందుకంటే జగదీశ్వర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు. ఉద్యమకాలం నుంచి ఆయన కేసీఆర్ వెన్నంటే ఉన్నాడు. ఆ విషయం కవితకు తెలియంది కాదు. అదే సమయంలో తన సోదరుడు కేటీఆర్ కు కూడా జగదీశ్వర్ రెడ్డి ఆప్తమిత్రుడని కవితకు తెలుసు. అందుకే ఇక నేరుగా ఎటాక్ చేయడం ప్రారంభించినట్లుంది అయినా సరే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కొందరు వెనకేసుకు వస్తున్నారన్ని అన్నారు. లిల్లీపుట్ నాయకుడు అంటూ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఆమె మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో పార్టీని నాశనం చేసిన వాళ్లు తనపై బురద జల్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నల్లగొండలో చచ్చీచెడీ .. చావుతప్పి కన్నులొట్ట పోయి ఒక్కడే గెలిచారని అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నా బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని అన్నారు. లిల్లీపుట్ నాయకుడు వల్లనే తనపై ట్రోల్స్ చేస్తున్నా స్పందించడం లేదన్నారు. నేడు కూడా జగదీశ్ రెడ్డి ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ కు జగదీశ్వర్ రెడ్డి వెళ్లపోతున్నారు. తాను కేసీఆర్ కు రాసిన లేఖ బయటపెట్టింది ఎవరన్నది తేలేవవరకూ తాను పార్టీకి దూరంగా ఉంటానని కల్వకుంట్ల కవిత చెప్పడం చూస్తే తాను పార్టీ నుంచి బయటకు వెళ్లిపోవాలనే ఉద్దేశ్యం ఆమెలో స్పష్టంగా కనిపిస్తుంది. తనంతట తాను రాజీనామా చేయకుండా పార్టీ కనుక సస్పెండ్ చేస్తే తనకు సానుభూతి మాత్రం పుష్కలంగా లభిస్తుందని కవిత అంచనా వేస్తున్నారు. అందుకే ఇన్నాళ్లు కేసీఆర్ చుట్టూ దయ్యాలు.. అంటూ వ్యాఖ్యలు చేసిన కవిత ఇప్పుడు నేరుగా జగదీశ్వర్ రెడ్డిని టార్గెట్ చేయడం చూస్తుంటే తాను సస్పెండ్ కావాలని



కోరుకుంటున్నట్లు కనపడుతుంది. తన కోపమంతా సోదరుడు కేటీఆర్ పైనే. అయితే నేరుగా కేటీఆర్ పేరు ప్రస్తావించకుండా జగదీశ్వర్ రెడ్డి పేరుతో విమర్శలకు దిగి ఒకరకంగా పార్టీ నాయకత్వానికి సవాల్ విసిరారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో... స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్వకుంట్ల కవిత స్పీడ్ పెంచారని ఎవరికైనా ఇట్లే అర్థమవుతుంది. టీవీ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ తన ప్రయాణంపై కూడా ఆమె స్పష్టత నిచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరొకవైపు బీఆర్ఎస్ కూడా ఆచితూచి కవిత విషయంలో వ్యవహరిస్తుంది. తాము పట్టించుకోనట్లు వదిలేసినా, కవిత కాలు దువ్వడానికి కారణం గుర్తించి నాయకత్వం కూడా నెమ్మదిగానే అడుగులు వేయాలని నిర్ణయించినట్లుంది. అందుకే కవిత తనపై చేసిన విమర్శలకు జగదీశ్వర్ రెడ్డి చాలా హుందాగా సమాధానమిచ్చారు. సంయమనం ప్రదర్శించారు. కేసీఆర్ ను కలసి వచ్చిన తర్వాత మీడియా సమావేశం పెట్టి జగదీశ్వర్ రెడ్డి తన ఉద్యమ ప్రస్తానంపై కవితమ్మకు ఉన్న జ్ఞానానికి జోహార్లని, ఆమె చేసిన ప్రయత్నాలకు తాను సానుభూతిని తెలియచేస్తున్నానని మాత్రమే చెప్పి వదిలేశారు. దీన్ని బట్టి చూస్తుంటే కవిత విషయంలో కాస్త ఓపిగ్గా వేచి చూడటమే బెటరని గులాబీ పార్టీ అధినేత భావిస్తునట్లు స్పష్టంగా కనపడుతుంది.

**షాకింగ్ రియాక్షన్**

నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి ఆమెకు ఉన్న జ్ఞానానికి జోహార్లు. నేను చావు తప్పి కన్ను లొట్టపోయినట్టు గెలిచాను. కానీ కొందరు అసలు గెలవలేదు కదా. ఈమధ్య చాలాసార్లు నేను కేసీఆర్ గారిని కలిశాను. అసలు కవిత గురించి చర్చ జరగలేదు. అదే విషయాన్ని ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పాను. గత పాతిక సంవత్సరాలుగా పార్టీలో క్రమశిక్షణ ఉన్న సైనికుడిగా పనిచేస్తున్నాను. 2001 నుంచి ఇప్పటివరకు కుమ్మడి నల్గొండ జిల్లాలో గెలుపులకు, ఓటములకు నేనే బాధ్యత తీసుకున్నాను. గెలిచినప్పుడు క్రెడిట్ తీసుకోలేదు. ఓడిపోయినప్పుడు పారిపోలేదు. కెసిఆర్ ను, భారత రాష్ట్ర సమితిని బదనాం చేసే విధంగా కవిత మాటలు ఉన్నాయి. రేవంత్, రాధాకృష్ణ మాట్లాడినట్టుగానే ఆ వ్యాఖ్యలు ఉన్నాయని" జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలు.. కవిత వ్యవహార శైలిపై అడిగిన ప్రశ్నకు జగదీశ్వర్ రెడ్డి చాలా సులువుగా సమాధానం చెప్పారు. పార్టీలో అసలు కల్వకుంట్ల కవితపై చర్చ జరగలేదని.. అదంతా సింపుల్ వ్యవహారమని జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కవిత చాలా సీరియస్గా తీసుకున్నారు. అందువల్లే ఆమె విలేకరుల సమావేశంలో ఫైర్ బ్రాండ్ లాగా మాట్లాడారు. జగదీశ్వర్ రెడ్డి పేరు పెట్టకుండానే.. అతని విషయం గురించి ప్రస్తావించకుండానే.. లిల్లీ పూట్ అని సంబోధించారు. ఇటీవల ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ జగదీశ్వర్ రెడ్డిని మరుగుజ్జునాయకుడు అని పేర్కొన్నారు. అది అర్థం వచ్చే విధంగా కవిత కూడా విమర్శలు చేయడంతో సూర్యాపేట ఎమ్మెల్యే.. రాధాకృష్ణ పేరును, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ పేరును ప్రస్తావించారు. కవిత విమర్శలు చేయడం.. జగదీశ్వర్ రెడ్డి ప్రతి విమర్శలు చేయడంతో ప్రస్తుతానికి రాజకీయ వాతావరణం వేడెక్కింది. అయితే ఇది ఎక్కడదాకా వెళ్తుంది.. గులాబీ బాస్ మధ్యలో ఎంట్రీ ఇస్తారా.. స్థానిక ఎన్నికలు, వాటికంటే ముందు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. జరుగుతాయని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో.. ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# నల్గొండ ను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతాము

**నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు రాష్ట్రంలోనే మొదటి స్కూల్ కావాలి**

**9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి**

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ:** నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు.నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి



కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హాబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని,విద్య ,ఉపాధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ **రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా,** బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికిచర్యలుతీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25 ఎకరాలలో నిర్మించనున్నామని, ఈ పాఠశాలలో మంచి ఫ్యాకల్టీ తో పాటు, అన్ని వెసులుబాట్లు ఉంటాయని, పాఠశాల భవనాలు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు మంచి స్థలాన్ని గుర్తించడం జరిగిందని, త్వరలోనే అక్కడ శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రొఫెషనల్ గా తయారవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ పాఠసాల విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండ లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు.అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రాష్ట్రపతితో వరుసభేటీలు ఏం జరుగుతోంది...



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:**దేశంలో రాజకీయ వేడి రాజుకుంటున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో వేర్వేరుగా భేటీ కావడం చర్చనీయాంశమైంది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో.. మణిపూర్ అంశంపై ప్రతిష్టంభన నెలకొన్న వేళ ఈ సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాష్ట్రపతి పాలన పొడిగింపు, ఉపరాష్ట్రపతి ఎన్నిక వంటి అంశాలపై చర్చ జరిగి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వేర్వేరుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కావడం జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది. ఆదివారం సాయంత్రం వేళ అమిత్ షా రాష్ట్రపతిని కలవగా, అంతకు ముందు మధ్యాహ్నం ప్రధాని మోదీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ఆమెతో భేటీ అయ్యారు. ఒకే రోజు అది కూడా కొన్ని గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు కీలక సమావేశాలు దేశ రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిచ్చాయి. సాధారణంగా ఎప్పుడో ఓసారి ఇలాంటి ఉన్నత స్థాయి సమావేశాలు జరుగుతుంటాయి. కానీ ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నడుస్తుండడం, ప్రతిపక్షాల ఆందోళనలతో సభల్లో ప్రతిష్టంభన ఏర్పడిన నేపథ్యంలో ఈ భేటీలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.రాష్ట్రపతి కార్యాలయం ఈ సమావేశాల వివరాలను అధికారికంగా వెల్లడించినప్పటికీ.. వాటి వెనుక గల ఖచ్చితమైన కారణాలను మాత్రం తెలియజేయలేదు. దీనిపై రాజకీయ వర్గాలు, విశ్లేషకులు రకరకాల కోణాల్లో ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా లోక్‌సభలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించే బిల్లుకు ఆమోదం లభించిన తర్వాత ఈ భేటీలు జరగడం గమనార్హం. అంతేకాకుండా పార్లమెంటులో అనేక రాజకీయ అంశాలపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో దేశ అత్యున్నత నాయకులు రాష్ట్రపతితో సమావేశం కావడం, కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సంప్రదింపులు జరిపి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు.ఈ సమావేశాలు ప్రధాని మోదీ ఇటీవల విదేశీ పర్యటనలైన యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవులకు వెళ్లిన తర్వాత జరగడం కూడా ఒక ముఖ్యమైన అంశంగా నిలుస్తోంది. తన పర్యటనల వివరాలను రాష్ట్రపతికి వివరించి ఉంటారని భావిస్తున్నారు. అలాగే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ తన పదవికి రాజీనామా చేయడం కూడా ఈ భేటీకి మరో కారణమై ఉండవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియపై కూడా ఈ సమావేశాల్లో చర్చించి ఉండవచ్చని తెలుస్తోందిభారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటరీ కార్యకలాపాలు, ప్రభుత్వ నిర్ణయాలు, దేశ భద్రతకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వ అధినేతలు రాష్ట్రపతికి సమాచారం ఇవ్వడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోనే ప్రధాని, హోంమంత్రి రాష్ట్రపతిని కలిసి ప్రస్తుత పరిణామాలపై చర్చించి ఉంటారని తెలుస్తోంది. ఈ భేటీలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో.. అందులోనూ దేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సమయంలో జరగడం ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో మరింత ఆసక్తిని పెంచింది.

## గిరిజనలకు తప్పని ఇక్కట్లు


**అదిలాబాద్, ఆగస్టు 4:**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏజెన్సీ మండలాల్లో వాగు అవతల ఉన్న ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని సందర్భాలలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటుతున్నారు. తాజాగా అలాంటి ఘటన ఇందుకు ఉదాహరణగా నిలిచింది.కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని బోర్లగూడ గ్రామానికి చెందిన జాదవ్ అశ్విని వారం రోజుల కిందట ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చారు. శనివారం తల్లిబిడ్డలను 102 వాహనంలో స్వగ్రామానికి తీసుకువస్తున్న క్రమంలో అనార్ పల్లి గ్రామ శివారులో ఉన్న వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో బిక్కుబిక్కు మంటూ బాలింతను కుటుంబసభ్యులు ఎత్తుకోగా, 102 అంబులెన్స్ పైలట్ చోలే అర్జున్ శిశు వును ఎత్తుకుని వాగు దాటారు. ప్రతి ఏటా వర్షాకాలంలో మారుమూల గ్రామస్తులకు వాగులపై వంతెనలు లేక ఇలాంటి కష్టాలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన పాలక ప్రభుత్వాలకు తమ గోడును విన్నవించిన తమ సమస్యలు పరిష్కారం కావడంలేదని, ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి వాగు పై వంతెన నిర్మించి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సినిమా





## ఉగ్రావతారం శాంతించేలా లేదు




యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహ బాక్సాఫీస్ వద్ద సంచలనం రేపుతోంది. హరిహర వీరమల్లుకు పోటీగా ఒక రోజు ఆలస్యంగా రిలీజైన ఈ సినిమా మీద ముందు పెద్దగా అంచనాలు లేవు. రిలీజ్ రోజు అన్ని కేంద్రాల్లో షోలు కూడా చాలా తక్కువగా పడ్డాయి. అయితే మౌత్ టాక్ బాగుంటే ఎలాంటి ప్రమోషన్లు చేయకపోయినా జనాలు థియేటర్లకు కదిలి వస్తారని ఈ సినిమా ఋజువు చేస్తోంది. హైదరాబాద్ అడ్వాన్స్ బుకింగ్స్ లో పదో రోజులో ఉన్న మహావతార్ 1 కోటి 40 లక్షలకు పైచిలుకు వసూలు చేయగా ఇంకా నాలుగో రోజులోనే ఉన్న కింగ్డమ్ 98 లక్షల దగ్గరే ఉండటం ట్రెండ్ ఎటు ఉందో సూచిస్తోంది. బుక్ మై షోలో సండే ప్రతి గంటకు సగటున 11 వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోతున్న చిత్రం మహావతార్ నరసింహ ఒక్కటే. దీని ఓవర్ ఫ్లోస్ ఇతర సినిమాల కలెక్షన్లకు ఉపయోగపడుతున్నాయనే కామెంట్లు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా డెబ్భై కోట్ల గ్రాస్ దాటేసిన ఈ డివోషనల్ డ్రామా ఇంకో వారంలో వంద కోట్ల మైలురాయిని అందుకోవడం ఖాయం. ఇప్పటిదాకా ఏ భాషలోనూ ఒక యానిమేషన్ మూవీ ఇంత వసూలు చేయడం ఎప్పుడూ జరగలేదు. ఇరవై సంవత్సరాల క్రితం హనుమాన్ మంచి విజయం సాధించింది కానీ కలెక్షన్ల పరంగా రికార్డులు నమోదు చేయలేదు. మహావతార్ నరసింహ ఇప్పట్లో శాంతించేలా లేదని ఇండస్ట్రీ టాక్. ఆగస్ట్ 14 కూలి, వార్ 2 వచ్చేదాకా ఈ పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండదని అంటున్నారు. సహనిర్మాతగా ఉన్న హొంబాలే ఫిలింస్ సైతం ఇంత పెద్ద రెస్పాన్స్ ఊహించలేదేమో. బిజినెస్ లో ఇన్వాల్ అయిన బయ్యర్లందరూ మంచి లాభాలు కళ్లజూస్తున్నారు.

## తమన్ చూడాల్సిన మరో కోణం



నిన్న విడుదలైన ఓజి మొదటి లిరికల్ సాంగ్ కి అభిమానులు ఊగిపోతున్నారు. తెలుగు, ఇంగ్లీష్, జపాన్ బాషలను కలగలిపి రాయించిన వెరైటీ లిరిక్స్ కి తమన్ కంపోజ్ చేసిన అల్ట్రా ఫాస్ట్ బీట్స్ ఓ రేంజ్ లో కిక్ ఇస్తున్నాయి. వ్యూస్ పరంగా అప్పుడే రికార్డుల వేట మొదలైపోయింది. ముందు నుంచి ఈ ప్రాజెక్టు మీద విపరీతమైన అంచనాలు పెట్టుకున్న ఫ్యాన్స్ కోణంలో చూసుకుంటే దర్శకుడు సుజిత్ వాళ్ళ మనసులను గెలిచేసుకున్నాడు. యానిమేషన్ షాట్, రియల్ సీన్లు రెండు కలగలిపి గ్యాంగ్ స్టర్ గా పవన్ కళ్యాణ్ చేయబోయే విధ్వంసాన్ని శాంపిల్స్ రూపంలో చూపించడం బాగా వర్కౌట్ అయ్యింది. ఇప్పుడు కొన్ని ప్రాక్టికల్ విషయాలు మాట్లాడుకోవాలి. ఓజి సాంగ్ ఛార్ట్ బస్టర్ అనిపిస్తోంది కానీ సాధారణ ప్రేక్షకులకు అంత వేగంగా ఎక్కుతోందా అంటే వెంటనే చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఎందుకంటే సోషల్ మీడియా రెస్పాన్స్ మిశ్రమంగా కనిపిస్తోంది. టైటిల్ సాంగ్స్ కంపోజ్ చేయడంతో దేవిశ్రీ ప్రసాద్ ది ప్రత్యేక శైలి. గబ్బర్ సింగ్, శంకర్ దాదా ఎంబిబిఎస్, పుష్ప లాంటి వాటికి ఇచ్చిన పాటలు ఎక్కువ కాలం నిలిచిపోయాయి. కానీ తమన్ కొంచెం ఈ విషయంలో కొంచెం స్ట్రగుల్ అవుతూ ఉంటాడు. అప్పటికప్పుడు ఎక్కినా తర్వాత వాటి లైఫ్ మీద డౌట్లు వచ్చేలా రీచ్ హెచ్చుతగ్గులకు గురవుతూ ఉంటుంది. ఓజి గురించి ఇంత డిస్కషన్ కు కారణముంది. కొన్ని నెలల నుంచి తమన్ చాలా ఇంటర్వ్యూలలో ఓజి గురించి ఓ రేంజ్ లో ఎలివేషన్లు ఇస్తూ వచ్చాడు. ఇప్పటికదాకా పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే బెస్ట్ ఆల్బమ్ అవుతుందనే రేంజ్ లో హైప్ పెంచేశాడు. వాటిని నిలబెట్టుకునేలా ప్రతి పాట ఉండాల్సిందే.

## చాట్‌జీపీటీతో పాటలు చేస్తున్న అనిరుధ్




ప్రస్తుతం ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చుట్టూనే తిరుగుతోంది. అది ప్రవేశించని రంగం లేదు. వాడుకున్నోళ్లకు వాడుకున్నంత అన్నట్లుగా దాని సాయంతో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరిస్తున్నారు. సినీ రంగంలోనూ ఏఐ వాడకం పెరుగుతోంది. మున్ముందు సినిమాల మేకింగ్‌లో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రతి టెక్నీషియన్ దీన్ని వాడుకునేలా కనిపిస్తున్నారు. సంగీతంలో కూడా ఏఐ పాత్ర కీలకం కాబోతోందనడానికి ఎన్నో ఉదాహరణలు కనిపిస్తున్నాయి.ఇండియాలో టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకడైన అనిరుధ్ రవిచందర్.. ఇప్పటికే పాటల కోసం చాట్ జీపీటీని వాడడం మొదలుపెట్టేశాడట. ఈ విషయాన్ని ఒక ఇంటర్వ్యూలో అతను ఓపెన్‌గా చెప్పేశాడు. చాట్ జీపీటీలో ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ తీసుకుని.. పాటల్లో దాని సాయం తీసుకుంటున్నట్లు అతను వెల్లడించాడు. ఒక పాట కంపోజ్ చేస్తుండగా.. చివరి రెండు లైన్ల దగ్గర తాను స్టక్ అయిపోయినట్లు అనిరుధ్ తెలిపాడు. మిగతా పాట అంతా అయిపోయినా.. ఆ రెండు లైన్ల విషయంలో కొత్త ఐడియాలేమీ రాలేదని.. దీంతో చాట్ జీపీటీని ఆశ్రయించానని అనిరుధ్ తెలిపాడు. ముందు రెడీ అయిన లైన్లన్నింటినీ అందులో పోస్ట్ చేసి, సజెషన్స్ ఇచ్చి మిగతా రెండు లైన్ల కోసం ఐడియా అడిగితే.. అది చాలా ఆప్షన్లు ఇచ్చిందని అనిరుధ్ తెలిపాడు. ఐతే అతను చాట్ జీపీటీని అడిగింది లిరిక్స్ కోసమా.. ట్యూన్ కోసమా అన్నది స్పష్టంగా చెప్పలేదు. అతను అడిగింది ఏదైనప్పటికీ.. ఇలాంటి టాప్ మ్యూజిక్ డైరెక్టర్ చాట్ జీపీటీ సాయంతో సాంగ్స్ చేస్తున్నాడా అని సోషల్ మీడియా జనాలు ఆశ్చర్యపోతున్నారు. భవిష్యత్తులో సాంగ్స్ కంపోజింగ్ ఎలా ఉండబోతోందో.. ఏఐ అందులో ఎలాంటి పాత్ర పోషించబోతోందో చెప్పడానికి ఇది ఉదాహరణ అని చెప్పుకోవచ్చు. కాస్త సంగీత జ్ఞానం ఉన్న వాళ్లు దీని సాయంతో ఈజీగానే పాటలు కంపోజ్ చేసేస్తారేమో.

## ‘బేబి’కి అవార్డొచ్చింది.. గొడవ సద్దుమణిగింది



టాలీవుడ్లో చిన్న సినిమాల్లో సెన్సేషనల్ హిట్స్ లిస్టు తీస్తే ‘బేబి’ పేరు అందులో కచ్చితంగా ఉంటుంది. వైష్ణవి చైతన్య, ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ లాంటి అప్‌కమింగ్ ఆర్టిస్టులను పెట్టుకుని దర్శకుడిగా రెండు సినిమాల అనుభవం ఉన్న సాయి రాజేష్ పరిమిత బడ్జెట్లో రూపొందించిన ఈ చిత్రం రెండేళ్ల కిందట బాక్సాఫీస్ దగ్గర ప్రకంపనలు రేపింది. ఏకంగా వంద కోట్ల వసూళ్లతో పెద్ద షాకే ఇచ్చింది. ఐతే ఈ విజయం తర్వాత ఇదే టీం కలిసి ఇంకో సినిమాను అనౌన్స్ చేసింది.ఆనంద్-వైష్ణవి జంటగా.. సాయిరాజేష్ స్క్రిప్టుతో, ఎస్కేఎన్ నిర్మాణంలో ఆ సినిమాను ప్రకటించారు. కానీ ఏం జరిగిందో ఏమో.. తర్వాత ఈ టీం బ్రేక్ అయిపోయింది. ఆనంద్, వైష్ణవి ఈ సినిమా నుంచి వైదొలిగారు. వారి స్థానంలోకి కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీప్రియ వచ్చారు. ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ జరుపుకుంటోంది. కాగా.. ఆనంద్, వైష్ణవిలతో సాయి రాజేష్, ఎస్కేఎన్‌లకు ఏదో గొడవ జరిగిందంటూ ఆ మధ్య గట్టి ప్రచారమే జరిగింది. తెలుగమ్మాయిలను ఎంకరేజ్ చేయకూడదంటూ వేరే ఈవెంట్లో ఎస్కేఎన్ చేసిన కామెంట్.. వైష్ణవిని ఉద్దేశించే అన్న చర్చ జరిగింది. తర్వాత ఈ కామెంట్ల మీద ఎస్కేఎన్ వివరణ ఇచ్చినా జనాలకు సందేహాలు తొలగిపోలేదు. ఐతే ఇప్పుడు ‘బేబి’ సినిమాకు రెండు నేషనల్ అవార్డులు వచ్చిన నేపథ్యంలో మొత్తం కథ మారిపోయింది. ఈ సందర్భంగా పెట్టిన ప్రెస్ మీట్‌కు సాయి రాజేష్, ఎస్కేఎన్ మాత్రమే కాక.. ఆనంద్, వైష్ణవి సైతం వచ్చారు. అందరూ కలుపుగోలుగా కనిపించారు. మీడియా ముందు కూడా ఫ్రెండ్లీగా మాట్లాడారు. ఐతే మీడియా వాళ్లు పాత విషయాలు గుర్తు చేసి వాళ్లను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయలేదు.

## లోకేష్ ఇంటర్వ్యూ గురించి రజినీ కామెడీ



సూపర్ స్టార్ రజినీకాంత్ తెర మీద ఎంతగా కోలాహలంగా కనిపిస్తారో, ఎలా ఎంటర్టైన్ చేస్తారో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. బయట దానికి భిన్నంగా ఎంతో సింపుల్‌గా కనిపించడమే కాక.. తన మీద తనే జోకులు వేసుకుని నవ్వించడమూ రజినీకే చెల్లు. ఆయన ఎప్పుడు స్టేజ్ ఎక్కినా నవ్వులు పండించడానికే ప్రయత్నిస్తారు. చెన్నైలో జరిగిన ‘కూలీ’ ప్రమోషనల్ ఈవెంట్లోనూ రజినీ తన మార్కు స్పీచ్‌తో అలరించారు. ముఖ్యంగా దర్శకుడు లోకేష్ కనకరాజ్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ గురించి రజినీ మాట్లాడిన తీరు.. ఆడిటోరియాన్ని నవ్వుల్లో ముంచెత్తింది. ‘కూలీ’ సినిమాను తన కంటే మిగతా వాళ్లే మీడియా ద్వారా బాగా ప్రమోట్ చేశారని రజినీ ఈ సందర్భంగా చెప్పడం విశేషం.నాగార్జున, అమిర్ ఖాన్ ‘కూలీ’ గురించి ఇచ్చిన ఇంటర్వ్యూల వల్లే ఈ సినిమాకు హైప్ పెరిగిందని.. అలాగే దర్శకుడు లోకేష్ సైతం చాలానే ఇంటర్వ్యూలు ఇచ్చాడని రజినీ చెప్పాడు. ఐతే ఒక యూట్యూబ్ ఛానెల్‌కు లోకేష్ ఇచ్చిన ఇంటర్వ్యూను తాను చూశానని.. అది రెండు గంటల 10 నిమిషాల నిడివితో ఉందని రజినీ గుర్తు చేసుకున్నాడు. తాను కూర్చుని, నిలబడి, అటు ఇటు తిరుగుతూ ఆ ఇంటర్వ్యూ చూశానని.. కానీ అది ఎంతకీ అయిపోలేదని.. పడుకుని లేచిన తర్వాత కూడా ఇంటర్వ్యూ కంటిన్యూ అవుతూనే ఉందని రజినీ అనడంతో అందరూ పగలబడి నవ్వారు. ఇక లోకేష్ తనకు కథ చెప్పడానికి వచ్చినపుడు.. తను కమల్ ఫ్యాన్ అని చెప్పాడని.. అలా ఎందుకు చెబుతున్నాడో అర్థం కాలేదని.. ఐతే ఈ స్టోరీ ఇంటలిజెంట్‌గా ఉండబోతోందని, తన స్టయిల్లో పంచ్ డైలాగులతో ఉండబోదని ఇన్‌డైరెక్ట్‌గా తనకు హింట్ ఇచ్చాడని తర్వాత అర్థమైందని రజినీ చమత్కరించాడు.

## ఇంటిల్లిపాది చూడాల్సిన సినిమా




కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం బకాసుర రెస్టారెంట్. ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈవేడుకకు హీరో సుధీర్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ “ప్రవీణ్ ఈ సినిమాతో హీరోగా మారుతున్నాడు. ఈ సినిమా ప్రవీణ్‌కు మంచి బ్రేక్ తీసుకురావాలని కోరుకుంటున్నా”అని అన్నారు. దర్శకుడు ఎస్‌జె శివ మాట్లాడుతూ “ప్రవీణ్ మా కథను ఒప్పుకోవడం ఈ సినిమా రూపొందడానికి ప్రధాన కారణం. ఈ చిత్రంలో వైవా హర్ష, ఫణిల పాత్రలు కూడా ఎంతో బాగుంటాయి. ట్రైలర్‌కు మించిన విధంగా సినిమా ఉంటుంది”అని పేర్కొన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ బకాసుర రెస్టారెంట్%%% ఇంటిల్లిపాది చూడాల్సిన ఎంటర్‌టైనర్, ఎమోషనల్ ఫిల్మ్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత జనార్ధన్, సత్యం రాజేష్, షైనింగ్ ఫణి, వివేక్ దండు, అమర్, రామ్ పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, బాల సరస్వతి, వికాస్ బడిస, వినయ్ కొట్టి పాల్గొన్నారు.



# క్రీడలు



## రోహిత్, కోహ్లీల రీఎంట్రీ షురూ..



ఇంగ్లాండ్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత, భారత జట్టు ఆసియా కప్ 2025 సవాలును ఎదుర్కోనుంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌ను నిర్వహించే బాధ్యత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు అప్పగించారు. భారతదేశం గ్రూప్ ఏలో ఉంది. ఇక్కడ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, పాకిస్తాన్, ఒమన్ వంటి జట్లతో తలపడుతుంది. ఇంగ్లాండ్ పర్యటన ముగిసిన వెంటనే, టీం ఇండియాకు మరో సవాలుతో కూడిన సిరీస్ ఆడనుంది. ఒక నెల విరామం తర్వాత, భారత ఆటగాళ్ళు సెప్టెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తారు. ఆ తర్వాత షెడ్యూల్ చాలా బిజీగా ఉంటుంది. రాబోయే నెలల్లో భారత క్రికెట్ జట్టు అనేక జట్లను ఎదుర్కోవలసి ఉంటుంది. కొన్ని సిరీస్‌లు స్వదేశంలో జరుగుతాయి. భారత ఆటగాళ్లు కొన్ని సిరీస్‌ల కోసం విదేశాలలో పర్యటిస్తారు. ఇంతలో, క్రికెట్ అభిమానులకు శుభవార్త ఏమిటంటే వారు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడటం కూడా చూడవచ్చు. కాబట్టి 2025 కోసం టీమ్ ఇండియా షెడ్యూల్‌ను పరిశీలిద్దాం. ఇంగ్లాండ్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత, భారత జట్టు ఆసియా కప్ 2025 సవాలును ఎదుర్కోనుంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌ను నిర్వహించే బాధ్యత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు అప్పగించారు. భారతదేశం గ్రూప్ ఏలో ఉంది. ఇక్కడ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, పాకిస్తాన్, ఒమన్ వంటి జట్లతో తలపడుతుంది. మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో యుఎఇతో జరుగుతుంది. దీని తర్వాత, క్రికెట్ ప్రేమికుల హృదయ స్పందనను పెంచే మ్యాచ్, ఇండియా వర్సెస్ పాకిస్తాన్, సెప్టెంబర్ 14న జరుగుతుంది. ఆసియా కప్ ఈ మ్యాచ్‌లు టీమిండియా టైటిల్ ప్రచారానికి నాంది మాత్రమే కాదు. 2026 ప్రపంచ కప్ సన్నాహాల్లో కూడా ఒక కీలక భాగం. ఆసియా కప్ ముగిసిన వెంటనే, భారతదేశం టెస్ట్ క్రికెట్‌లోకి వెళుతుంది. అక్కడ భారత జట్టు అక్టోబర్ ప్రారంభంలో వెస్టిండీస్‌తో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడతారు. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ప్రారంభమవుతుంది. రెండవ మ్యాచ్ అక్టోబర్ 10 నుంచి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతుంది. ఈ టెస్ట్ సిరీస్ భారత యువ బౌలర్లు, బ్యాట్స్ మెన్ తమను తాము నిరూపించుకోవడానికి ఒక గొప్ప అవకాశంగా ఉంటుంది. సొంత గడ్డపై టెస్ట్ క్రికెట్‌లో భారత్ చాలా బలంగా ఉంది. వెస్టిండీస్ వంటి అనుభవం లేని టెస్ట్ జట్టుపై భారత్ ఆధిక్యంలో ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే, విండీస్ జట్టు కూడా తనను తాను నిరూపించుకోవాలనే ఉద్దేశ్యంతో మైదానంలోకి దిగుతుంది. దీని తర్వాత, భారత జట్టు తదుపరి గమ్యస్థానం ఆస్ట్రేలియా అవుతుంది. ఇక్కడ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడాలి. అక్టోబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటన టీమిండియాకు అతిపెద్ద సవాలుగా మారవచ్చు. ఎందుకంటే, ఆస్ట్రేలియా గడ్డపై ఏ జట్టు గెలవడం అంత సులభం కాదు. వన్డే సిరీస్ పెర్త్ నుంచి ప్రారంభమవుతుంది. ఇక్కడ పేస్, బౌన్స్ భారత బ్యాట్స్‌మెన్ సహనాన్ని పరీక్షిస్తాయి. దీని తర్వాత, అడిలైడ్, సిడ్నీ వంటి ప్రతిష్టాత్మక మైదానాల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దీని కోసం జట్టులోకి తిరిగి రావొచ్చు. ఈ ఇద్దరు ఆటగాళ్ళు 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మొదటిసారి అంతర్జాతీయ క్రికెట్‌లో కనిపించనున్నారు. ఇది టీ20 సిరీస్‌లో భారత్‌కు ఒక వేదిక అవుతుంది. ఇక్కడ అది తన బెంచ్ బలాన్ని పరీక్షించుకోవచ్చు. మనుకా ఓవల్, వీఆ+, హోబర్ట్, గోల్డ్ కోస్ట్, గబ్బా వంటి మైదానాల్లో ఐదు మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో ప్రతి ఒక్కటి కొత్త వ్యూహాలు, కలయికలను చూడవచ్చు. హార్దిక్ పాండ్యా, శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాళ్ల ప్రదర్శనపై అందరి దృష్టి ఉంటుంది.

## కరుణ్ నాయర్ కెరీర్ ముగిసినట్టేనా?



ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సుదీర్ఘ టెస్టు సిరీస్‌లో టీమిండియా స్టార్ ఆటగాడు కరుణ్ నాయర్ పేలవమైన బ్యాటింగ్‌తో నిరాశ పరిచాడు. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు రిటైర్మెంట్ ప్రకటించడంతో బ్యాటింగ్‌ను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కరుణ్ నాయర్‌ను ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపిక చేశారు. పెద్దగా అనుభవం లేని ఆటగాళ్లతో బరిలోకి దిగిన భారత జట్టుకు నాయర్ పెద్ద దిక్కుగా ఉంటాడని, మెరుగైన బ్యాటింగ్‌తో అలరిస్తాడని టీమ్ యాజమాన్యం భావించింది. కానీ నాయర్ మాత్రం తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమయ్యాడు. నాలుగు టెస్టులు ఆడిన కరుణ్ కేవలం ఒక్కసారి మాత్రం అర్ధ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మిగతా అన్ని ఇన్నింగ్స్‌లలోనూ నిరాశ పరిచాడు. సహచర ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, రాహుల్, శుభ్‌మన్, రిషబ్, జడేజా, వాషింగ్టన్ తదితరులు మెరుగైన ప్రదర్శన చేసిన సిరీస్‌లో ఎంతో అనుభవజ్ఞుడైన నాయర్ మాత్రం పూర్తిగా నిరాశ పరిచాడు. భారీ ఆశలు పెట్టుకున్న అతను పేలవమైన బ్యాటింగ్‌తో తేలిపోయాడు. నాయర్ వైఫల్యం టీమిండియా బ్యాటింగ్‌పై బాగానే ప్రభావం చూపిందని చెప్పాలి. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి జోరా అనిపించిన కరుణ్ నాయర్ జాతీయ జట్టు తరఫున మాత్రం ఆ జోరును కొనసాగించలేక పోయాడు. వరుస వైఫల్యాలు చవిచూస్తున్నా అతనిపై కెప్టెన్, ప్రధాన కోచ్‌లు నమ్మకాన్ని ఉంచారు. కానీ నాయర్ మాత్రం వారి అంచనాలను తలకిందులు చేస్తూ పూర్తిగా నిరాశ పరిచాడు. గతంలో ఇంగ్లండ్‌పైన ట్రిపుల్ సెంచరీతో అదరగొట్టిన నాయర్ ఈ సిరీస్‌లో మాత్రం ఒక్కసారి కూడా మూడెంకెల స్కోరును అందుకోలేక పోయాడు. చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో మాత్రమే నాయర్ కాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేశాడు. ఈసారి (53) పరుగులు సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో మళ్లీ విఫలమయ్యాడు. జట్టును ఆదుకుంటాడని భావించగా 17 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. ఈ సిరీస్‌లో నాయర్ 8 ఇన్నింగ్స్‌లలో 25.62 సగటుతో కేవలం 205 పరుగులు మాత్రమే చేశాడు. గిల్, యశస్వి, సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ వంటి అనుభవం లేని బ్యాటర్లు కూడా నాయర్ కంటే ఎక్కువ పరుగులు సాధించడం గమనార్హం. దీన్ని బట్టి నాయర్ ప్రదర్శన ఎంత పేలవంగా సాగిందో ఊహించుకోవచ్చు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో ఘోర వైఫల్యం చవిచూసిన నాయర్‌కు సెలెక్టర్లు మరోసారి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. నాలుగు టెస్టుల్లో ఛాన్స్ ఇచ్చినా నాయర్ మాత్రం దాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవడంలో విఫలమయ్యాడు. దీంతో అతనికి రానున్న సిరీస్‌లలో టీమిండియా చోటు దక్కడం దాదాపు అసాధ్యమేనని చెప్పాలి.

### ఆ విషయంలో కోహ్లీని దాటేశాడు..



ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీం ఇండియా ప్రస్తుతం ఆతిథ్య జట్టుతో చివరి(ఐదో) టెస్టును ఆడుతోంది. ఈ మ్యాచ్ హోరాహోరిగా సాగుతోంది. అయితే ఈ సిరీస్‌లో టీం ఇండియా ఆటగాడు కెఎల్ రాహుల్‌అదిరిపోయే ప్రదర్శన చేస్తున్నాడు. బ్యాటింగ్‌లో 10 ఇన్నింగ్స్‌లో కలిపి 532 పరుగులు చేశాడు. మరోవైపు ఫీల్డింగ్‌లోనూ రాహుల్ సత్తా చాటుతున్నాడు. 5 మ్యాచుల్లో కలిపి 6 క్యాచులు (రెండో ఇన్నింగ్స్ కొనసాగుతోంది) అందుకున్నాడు. అయితే ఈ క్రమంలో విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఓ రికార్డును రాహుల్ బ్రేక్ చేశాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక క్యాచులు అందుకున్న భారత ఆటగాళ్ల లిస్టులో రాహుల్.. కోహ్లీని అధిగమించాడు. కోహ్లీ ఇంగ్లండ్‌లో 25 క్యాచులు అందుకోగా.. ప్రశిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో బెన్ డకెట్ క్యాచ్‌ను అందుకున్న రాహుల్ 26 క్యాచులతో కోహ్లీని దాటేశాడు. ఇక ఈ లిస్ట్‌లో రాహుల్ కంటే ముందు రాహుల్ ద్రవిడ్ (30), సునీల్ గవాస్కర్ (35) ఉన్నారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. భారత ముందుంచిన 374 పరుగుల టార్గెట్‌ను ఇంగ్లండ్ ఎలా అయినా ఛేధించాలని పట్టుదలతో ఉంది. నాలుగో రోజు 46 ఓవర్లు ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. క్రీజ్‌లో బ్రూక్(62), రూట్(40) ఉన్నారు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే ఇంగ్లండ్‌కు ఇంకా 168 పరుగులు అవసరం కాగా, భారత్ ఏడు వికెట్లు తీయాలి.

## మరో 5 ఏళ్లు ఆడతాను, కానీ..



అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత మహేంద్ర సింగ్ ధోని ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తోంది. 2025 ఐపీఎల్‌లో అతను 14 మ్యాచ్‌లు ఆడాడు. అందులో ధోని 13 ఇన్నింగ్స్‌లలో 24.50 సగటుతో 196 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ సీజన్‌లో అతని జట్టు ప్రదర్శన కూడా చాలా పేలవంగా ఉంది. జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. అయినప్పటికీ, జట్టు యాజమాన్యం అతనిపై చాలా నమ్మకంగా ఉంది. క్రికెట్ ప్రపంచంలో ఒక పేరు, ఒక శకం, ఒక భావోద్వేగం – మహేంద్ర సింగ్ ధోని. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత కూడా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున కొనసాగుతున్న ధోని, ఎప్పుడూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటాడు. "తలా" అని ప్రేమగా పిలుచుకునే ధోని రిటైర్మెంట్ గురించి ప్రతి సంవత్సరం చర్చ జరుగుతూనే ఉంటుంది. క్రికెట్ ప్రపంచంలో ఒక పేరు, ఒక శకం, ఒక భావోద్వేగం – మహేంద్ర సింగ్ ధోని. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత కూడా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున కొనసాగుతున్న ధోని, ఎప్పుడూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటాడు. "తలా" అని ప్రేమగా పిలుచుకునే ధోని రిటైర్మెంట్ గురించి ప్రతి సంవత్సరం చర్చ జరుగుతూనే ఉంటుంది. ధోని రిటైర్మెంట్ గురించి అనేక ఊహాగానాలు, వార్తలు వస్తున్నప్పటికీ, ధోని ఎప్పటిలాగే ప్రశాంతంగా స్పందించాడు. "నేను ఐపీఎల్ ఆడాలా, వద్దా అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం" అని ధోని ఒక సందర్భంలో స్పష్టం చేశాడు. వయసు పెరుగుతున్నా, ఫిట్‌నెస్ తగ్గినా, తన అంకితభావం, జట్టుపై ఉన్న ప్రేమ ఏ మాత్రం తగ్గలేదని చెప్పడానికి ఇది నిదర్శనం. ప్రొఫెషనల్ క్రికెట్‌లో ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో, పరుగుల కోసం ఆకలి ఎంత ముఖ్యమో ధోని నొక్కి చెప్పాడు. రిటైర్మెంట్ గురించి నిర్ణయం తీసుకోవడానికి తనకు ఇంకా చాలా సమయం ఉందని, ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని వెల్లడించాడు. మహేంద్ర సింగ్ ధోని, చెన్నై సూపర్ కింగ్స్.. ఈ రెండు పదాలు విడదీయరానివి. ధోని సారథ్యంలో చెన్నై ఐదు ఐపీఎల్ ట్రోఫీలను గెలుచుకుంది. ఒక కెప్టెన్‌గా, ఒక కీపర్‌గా, ఒక ఫినిషర్‌గా ధోని చెన్నై జట్టుకు ఎనలేని సేవలు అందించాడు. ధోని ఐపీఎల్ నుంచి తప్పుకునే ముందు తన చివరి మ్యాచ్ చెపాక్‌లోనే ఆడాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. ఇది చెన్నై అభిమానులను మరింత భావోద్వేగానికి గురిచేసింది. ధోని కెప్టెన్సీ బాధ్యతలను వదిలి రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించడం కూడా ఒక పెద్ద వార్త. అయినప్పటికీ, అవసరమైనప్పుడు ధోని మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకుని జట్టును ముందుకు నడిపించాడు. ఇది జట్టుకు ధోని ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది.

## గిల్ సేన గుండెల్లో గత్తరలేపిన గాయపడ్డ సింహం



ఈ టెస్ట్ సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు చివరి రోజుకు చేరడం విశేషం. ఇప్పుడు ఇంగ్లండ్ విజయానికి కేవలం 35 పరుగులు మాత్రమే అవసరం. భారత్ వైపు ఇంకా అద్భుతం చేయగల బౌలర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో, క్రిస్ వోక్స్ బ్యాటింగ్ చేయాల్సిన అవసరం వస్తుందా లేదా అనేది చూడాలి. క్రికెట్ ప్రపంచంలో ఆసక్తికరమైన వార్త..! భారత్-ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ చివరి రోజుకు చేరుకుంది. ఇంగ్లండ్ విజయానికి కేవలం 35 పరుగులు మాత్రమే అవసరం కాగా, భారత్ 4 వికెట్లు తీయాల్సి ఉంది. ఈ ఉత్కంఠభరితమైన పరిస్థితుల్లో, ఇంగ్లండ్ ఆటగాడు క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు సిద్ధంగా ఉన్నాడని జో రూట్ చేసిన ప్రకటన సంచలనం సృష్టించింది. ఐదవ టెస్ట్ మొదటి రోజు ఫీల్డింగ్ చేస్తూ క్రిస్ వోక్స్ భుజానికి గాయమైంది. దీంతో అతను మిగతా మ్యాచ్‌కి దూరమయ్యాడు. కానీ, తన జట్టు గెలుపు కోసం ఎంతగానైనా పోరాడటానికి సిద్ధంగా ఉన్నానని వోక్స్ సంకేతాలు పంపాడు. ఈ విషయాన్ని జో రూట్ మీడియాకు ధృవీకరించారు. "అతను పూర్తిగా సిద్ధంగా ఉన్నాడు. ఈ సిరీస్ మొత్తం మా ఆటగాళ్ళు ఇలాగే తమ శరీరాన్ని పణంగా పెట్టి ఆడారు. ఇలాంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాను, కానీ అవసరమైతే అతను బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు" అని రూట్ అన్నారు. గాయం తర్వాత కూడా వోక్స్ తన జట్టు కోసం ఆడటానికి సిద్ధంగా ఉండటం పట్ల జో రూట్ ప్రశంసలు కురిపించారు. గతంలో గాయంతో బాధపడుతున్నప్పటికీ బ్యాటింగ్ చేసిన రిషబ్ పంత్ ఉదాహరణను రూట్ గుర్తు చేశారు. "రిషబ్ పంత్ కాలుకు గాయమైనా బ్యాటింగ్ చేశాడు. వోక్స్ కూడా అలాగే ఇంగ్లండ్ కోసం తన శరీరాన్ని పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాడు. అతను చాలా బాధలో ఉన్నాడు, కానీ అతని అంకితభావం అద్భుతమైనది" అని రూట్ వివరించారు. ఈ టెస్ట్ సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు చివరి రోజుకు చేరడం విశేషం. ఇప్పుడు ఇంగ్లండ్ విజయానికి కేవలం 35 పరుగులు మాత్రమే అవసరం. భారత్ వైపు ఇంకా అద్భుతం చేయగల బౌలర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో, క్రిస్ వోక్స్ బ్యాటింగ్ చేయాల్సిన అవసరం వస్తుందా లేదా అనేది చూడాలి. ఈ విషయం ప్రస్తుతం క్రికెట్ అభిమానులందరినీ ఆకట్టుకుంటుంది. క్రికెట్ అంటే కేవలం గెలుపోటములు కాదు, ఆటగాళ్ళ అంకితభావం, పోరాట పటిమ కూడా అని మరోసారి రుజువు అవుతోంది.

## కొకా గాఫ్‌కు షాక్
## టీనేజర్ విక్టోరియా చేతిలో ఓటమి



గ్రాండ్‌స్లామ్ టైటిల్ విజేత, టాప్ సీడ్ కొకా గాఫ్ (అమెరికా)కు కెనడా ఓపెన్‌లో చుక్కెదురైంది. 18 ఏండ్ల లోకల్ స్టార్ ఎంబోకో విక్టోరియా మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో కొకా గాఫ్‌పై మెరుపు విజయం సాధించింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 6-1, 6-4తో విక్టోరియా సూపర్ విక్టరీ సాధించింది. రెండు ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో మెరిసిన విక్టోరియా.. అమెరికా స్టార్‌కు ఊహించిన షాక్ ఇచ్చింది. మరో మ్యాచ్‌లో ఎలెనా రిబకినా 5-7, 6-2, 7-5తో మూడు సెట్ల సమరంలో డయానపై గెలుపొంది క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ 6-4, 1-0తో ముందంజలో ఉండగా..ఫ్రాన్సిస్కో (అర్జెంటీనా) వాకోవర్ ఇచ్చాడు. దీంతో జ్వెరెవ్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. ఆస్ట్రేలియా ఆటగాడు అలెక్సీ పాపిరిన్ 4-6, 6-2, 6-3తో హోల్గర్ రూనెపై మూడు సెట్ల మ్యాచ్‌లో గెలుపొందాడు. 14 ఏస్‌లు, మూడు బ్రేక్ పాయింట్లతో మెరిసిన అలెక్సీ.. పాయింట్ల పరంగా 96-78తో అధిపత్యం చెలాయించాడు. టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా) 6-4, 6-2తో వరుస సెట్లలో గాబ్రియల్‌పై ఘన విజయం సాధించి ముందంజ వేశాడు.

# ఆరోగ్యం




## షుగర్‌ను కంట్రోల్ చేసే రామబాణం..






నేటి ఆధునిక జీవనశైలిలో చాలా మందిని వేధిస్తున్న సమస్యలలో మధుమేహం (డయాబెటిస్) ఒకటి. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే, మధుమేహాన్ని నియంత్రించడానికి మందులతో పాటు, కొన్ని సహజ పద్ధతులను అనుసరించడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. అలాంటి వాటిలో ఒకటి నేరుడు గింజల పొడి. ఇందులో పీచుపదార్థం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల మధుమేహాన్ని నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. జీర్ణక్రియ నుంచి మధుమేహాన్ని నియంత్రించడం వరకు నేరుడు పండ్లు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో తక్కువ కేలరీలు ఉంటాయి. అందువల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. దీనితో పాటు, ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. ఇది క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నిపుణుల మేరకు నేరుడు పండ్లు మాత్రమే కాకుండా దాని విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అంటున్నారు. దీనిని పొడి రూపంలో తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉంటాయి. నేరుడు గింజలలో జాంబోలిన్, జాంబుసిన్ అనే అంశాలు ఉంటాయి. ఇవి స్టార్చ్‌ను చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తాయి. ఇది చక్కెర స్థాయిని సహజంగా నియంత్రణలో ఉంచుతుంది. జామున్ గింజల పొడిని ప్రతిరోజూ ఒక టీస్పూన్ రూపంలో ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు. దీనిని స్మూతీలు, మజ్జిగ లేదా ఓట్స్‌లో కూడా కలపవచ్చు. కానీ ఎక్కువగా తీసుకోవడం వల్ల హైపోగ్లైసీమియా (రక్తంలో చక్కెర చాలా తక్కువగా ఉంటుంది) ఏర్పడుతుందని గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా వ్యక్తి ఇప్పటికే మందులు లేదా ఇన్సులిన్ తీసుకుంటుంటే చాలా ప్రమాదంగా మారే ఛాన్స్ ఉంది. నేరుడు పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన పండు. కాబట్టి ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచదు. కానీ ప్రతి వ్యక్తి ఆరోగ్యం భిన్నంగా ఉంటుంది. కాబట్టి వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దాని పరిమాణాన్ని నిర్ణయించుకోవాలి. కార్బోహైడ్రేట్ల మొత్తం సమతుల్యతను కాపాడుకోవాలి. దాంతో పాటు ప్రోటీన్, కూరగాయలు, ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోండి. ఈ పండు వేసవి, వర్షాకాలంలో సులభంగా లభిస్తుంది. ఇతర సమయాల్లో డబ్బాలో ఉంచిన నేరుడు పండ్లను కొనుగోలు చేస్తే, లేబుల్‌ని చూసి వాటిని కొనండి. అందులో చక్కెర ఉండకూడదు. మట్టి, బ్యాక్టీరియా లేదా పురుగుమందులు లేకుండా చూసుకోవాలి. అలాగే కడిగిన తర్వాత మాత్రమే తినండి.

## అమ్మాయిల ఆరోగ్యానికి అవకాడో..




అవకాడో పోషకాలు దండిగా ఉండే పండు. ఇది మహిళల ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అవకాడోలు హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి చాలా అవసరం. ఇది పీరియడ్స్‌ను క్రమబద్ధీకరించడంలోనూ సహాయపడుతుంది. అవకాడో పోషకాలు దండిగా ఉండే పండు. ఇది మహిళల ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అవకాడోలు హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి చాలా అవసరం. ఇది పీరియడ్స్‌ను క్రమబద్ధీకరించడంలోనూ సహాయపడుతుంది. అవకాడో చర్మానికి మేలు చేస్తుంది. అవకాడోలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు (మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు) అధికంగా ఉంటాయి. ఇవి మహిళల హార్మోన్లను సమతుల్యం చేయడంలో ఉపయోగపడతాయి. గర్భధారణకు కూడా అవకాడో మంచిది. అవకాడోలో ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది పిండం అభివృద్ధికి సహాయపడుతుంది. గుండెకు మేలు చేస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలంగా ఉంచుతుంది. అవకాడోలో ఎముకల బలానికి అవసరమైన విటమిన్ కె, కాల్షియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

## ఇక అనారోగ్యానికి నో ఎంట్రీ..




ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో పోషకాలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. అటువంటి పోషకాలను అందించేవాటిలో పిస్తా పప్పులు కూడా ప్రముఖమైనవి.పిస్తాలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ బి6, ప్రొటీన్, కాల్షియం, ఐరన్ పెద్ద మొత్తంలో లభిస్తాయి. రోజూ పిస్తాపప్పును తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తుల రక్తంలోని షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉండడంతో పాటు అనేక రకాల ఆరోగ్య సమస్యలు కూడా దూరమవుతాయి. పిస్తా పాలతో కలిపి కూడా త్సిసుకోవచ్చు. కండరాలు బలోపేతం: పిస్తాపప్పులు, పాలు కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. ఎందుకంటే ఈ కాంబినేషన్‌లో కండరాలను బలోపేతం చేసే ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే వీటిని రోజు తీసుకోవాలి. ఎముకలు దృఢత్వం: పిస్తా పప్పులను పాలలో మరిగించి తింటే ఎముకలకు బలం చేకూరుతుంది. ఎందుకంటే పాలు పిస్తాలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలకు ఉపయోగకరంగా ఉంటుంది. పిస్తాలను పాలలో మరిగించడం వల్ల కీళ్ల నొప్పులు దూరమవుతాయి. కళ్లకు ప్రయోజనాలు: మొబైల్ లేదా ల్యాప్‌టాప్‌లో నిరంతరం పనిచేసే వ్యక్తుల కళ్లపై చెడు ప్రభావం ఉంటుంది. ఈ పరిస్థితిలో మీరు పిస్తాలను పాలలో ఉడికించి తినవచ్చు. దీనివల్ల కళ్లకు మేలు జరుగుతుంది. కంటి చూపు మెరుగుపడుతుంది. బ్లడ్ షుగర్ కంట్రోల్: పిస్తా పాలు కలిపి తీసుకోవడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు జరుగుతుంది. పాలలో ఉడకబెట్టిన లేదా నానబెట్టిన పిస్తా పప్పులను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. అలాగే అనేక రకాల పోషకాలు అందడం వల్ల దృఢంగా ఉండగలుగుతారు.

## గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే...!



గుండె ఆరోగ్యంగా ఉండాలంటే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం చాలా అవసరం. కొలెస్ట్రాల్‌ను నియంత్రించేందుకు మందులకు మారుగా సహజ ఆహార పదార్థాలే ఉత్తమం. ఓట్స్, చేపలు, చిక్కుళ్లు, గింజలు, పండ్ల వంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చడం ద్వారా గుండె సంబంధిత సమస్యలను నివారించవచ్చు. మన రోజూవారీ ఆహారంలో కొన్ని ఆరోగ్యకరమైన పదార్థాలు ఉన్నప్పుడు.. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం తేలికే. చెడు కొలెస్ట్రాల్‌గా పిలవబడే ఎాణూ ఎక్కువగా ఉన్నప్పుడు గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో అడ్డుగా ఏర్పడటానికి దారితీస్తుంది. అయితే కొన్ని ప్రత్యేక ఆహారాలు ఎాణూ స్థాయిని తగ్గించడమే కాకుండా.. మంచి కొలెస్ట్రాల్ అయిన ఎణూను పెంచడంలో ముఖ్యంగా ఉంటాయి. ఓట్స్: ఓట్స్‌ను ఉదయాన్నే తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వీటిలో ఉండే బీటా గ్లూకాన్ అనే రకమైన ఫైబర్ రక్తంలోకి కొలెస్ట్రాల్ చేరకుండా ఆపుతుంది. రోజూవారీ ఆహారంలో ఓట్స్ ను చేర్చడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే అవకాశం ఉంది. కొవ్వు చేపలు: సాల్మన్, మాకెరల్, సార్డిన్స్ లాంటి చేపలలో ఒమేగా 3 కొవ్వులు చాలా ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగుపరచడంలో సాయపడతాయి. ట్రైగ్లిసరైడ్ స్థాయిలను తగ్గించి.. గుండె జబ్బుల నుండి రక్షణ ఇస్తాయి. వారంలో రెండు మూడుసార్లు వీటిని తినడం మంచిది. చిక్కుళ్లు: బలమైన ఫైబర్‌తో కూడిన చిక్కుళ్లు ఆకలి నియంత్రణలో సాయపడతాయి. కిడ్నీ బీన్స్, బ్లాక్ బీన్స్ లాంటివి కాల్షియం, ప్రోటీన్, ఐరన్ లాంటి పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరంలోని కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేయడంలో సాయపడతాయి. నట్స్: బాదం, వాల్‌నట్స్, పిస్తా లాంటి గింజలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బాగా పనిచేస్తాయి. ప్రత్యేకంగా వాల్‌నట్స్‌లో ఉండే ఆల్ఫా లినోలెనిక్ ఆసిడ్ అనే ఒమేగా 3 కొవ్వు ఆమ్లం, గుండె పనితీరుకు చాలా మేలు చేస్తుంది. అయితే ఇవి ఎక్కువ కేలరీలతో ఉంటాయి కాబట్టి తక్కువగా తీసుకోవడం అవసరం. పండ్లు: ఆపిల్, ద్రాక్ష, బత్తాయి, స్ట్రాబెర్రీ లాంటి పండ్లు పెక్టిన్ అనే కరిగే ఫైబర్ తో నిండి ఉంటాయి. ఈ ఫైబర్ %ాణూ% కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది. ఈ పండ్లను రోజూవారీ ఆహారంలో చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే గుండె ఆరోగ్యం మెరుగవుతుంది.

## పచ్చిఉల్లిగడ్డలు తింటే పొట్టలో ఏమౌతుందో తెలుసా..?



ఉల్లిపాయలు కేవలం వంటకాలకు రుచి కలిగించే పదార్థం మాత్రమే కాదు. పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, మధుమేహ నియంత్రణ, రోగ నిరోధక శక్తి వంటి అనేక లాభాలు కలుగుతాయి. మనం రోజూ వంటల్లో వాడే ఉల్లిపాయలు కేవలం రుచి కోసమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల మన శరీరానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఈ విషయంపై పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. పచ్చి ఉల్లిపాయల్లో క్వెర్సెటిన్ అనే శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి.. గుండె సంబంధిత జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రతిరోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పచ్చి ఉల్లిపాయల్లో ప్రీబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన ప్రేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారంలా పని చేసి వాటి సంఖ్యను పెంచుతాయి. దీని వల్ల జీర్ణక్రియ మెరుగుపడి.. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఇందులో ఉండే నీటి శాతం శరీరాన్ని డీహైడ్రేషన్ కాకుండా కాపాడుతుంది. ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తాయి. కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఉల్లిపాయలు సహాయపడతాయని అనేక పరిశోధనల్లో తేలింది. పచ్చి ఉల్లిపాయలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఉల్లిపాయల్లోని కొన్ని పదార్థాలు ఇన్సులిన్ పని తీరును మెరుగుపరచి.. మధుమేహాన్ని నియంత్రించడంలో తోడ్పడతాయి. ఉల్లిపాయల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి.. జలుబు, ఫ్లూ వంటి సాధారణ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ఉల్లిపాయలు ఆహారానికి రుచిని మాత్రమే కాకుండా.. మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల గుండెకు, జీర్ణక్రియకు, రోగ నిరోధక శక్తికి ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి రోజూ మీ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను భాగం చేసుకోవడం చాలా మంచిది.

## హార్మోన్ల సమస్యలతో పరేషాన్ అవుతున్నారా..?

మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో జింక్ అనే ఖనిజానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇది హార్మోన్ల సమతుల్యత, రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, నరాల ఆరోగ్యం వంటి అంశాల్లో ముఖ్య పాత్ర పోషిస్తుంది. జింక్ ను సహజంగా అందించే ఆహారాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. జింక్ అనే ఖనిజం, మహిళల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఇది శరీరంలో హార్మోన్ల సమతుల్యతను నిలబెట్టడంలో, నరాల వ్యవస్థకు బలాన్ని ఇవ్వడంలో, శారీరక శక్తి అభివృద్ధి చెందడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాగే రోగనిరోధక శక్తి బలంగా ఉండటానికి.. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయడానికి కూడా జింక్ అవసరం. బాదం, వాల్‌నట్ లాంటి గింజలు జింక్‌ను ఎక్కువగా కలిగి ఉంటాయి. వీటిని రోజూవారీ ఆహారంలో చేర్చడం వల్ల మహిళలలో రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. ఇవి శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు, ఖనిజాలతో నిండి ఉంటాయి. గుమ్మడికాయ గింజలు జింక్ కు ఒక అద్భుతమైన సహజ మూలం. ఇవి తక్కువ కేలరీలతో ఉండి.. ఆరోగ్యానికి చాలా లాభాలను ఇస్తాయి. వీటిని స్నాక్స్ గా లేదా సలాడ్ లలో వేసుకుని తినవచ్చు. వేరుశెనగలు, రాజ్మా, శనగలు, మినుములు లాంటి కాయధాన్యాల్లో మంచి మోతాదులో జింక్ ఉంటుంది. వీటిని వారం అంతా వాడుతూ ఉంటే.. శరీరానికి అవసరమైన ఖనిజాలు అందుతాయి. ఒక మామూలు గుడ్డులో జింక్ సరిపడినంత ఉంటుంది. ప్రతిరోజూ ఒక గుడ్డు తినడం వల్ల మహిళలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఇది ప్రోటీన్ తో పాటు జింక్‌ను కూడా ఇస్తుంది.


పాలు, పెరుగు, చీజ్ లాంటి పాలతో తయారయ్యే పదార్థాల్లో కూడా కొంతమేర జింక్ ఉంటుంది. ఇవి ఎముకల బలాన్ని పెంచడంలో సాయపడతాయి. రోజూ వీటిని తక్కువ పరిమితిలో తీసుకోవడం మంచిది. చికెన్, మటన్ లాంటి ఎర్ర మాంసాల్లో కూడా జింక్ లభిస్తుంది. అయితే ఇవి కొలెస్ట్రాల్ కారణంగా తక్కువగా తీసుకోవాలి. వారానికి 1 నుంచి 2 సార్లు తీసుకుంటే సరిపోతుంది. సన్ ఫ్లవర్ సీడ్స్ కూడా మంచి జింక్ మూలంగా పనిచేస్తాయి. ఇవి చివరికి జీర్ణక్రియను మెరుగుపరచడంలో శక్తిని పెంచడంలో సాయపడతాయి.



# వ్యాపారం



## ట్రంప్ వచ్చాక యూఎస్ నుంచి భారీగా పెరిగిన చమురు కొనుగోళ్లు..!




యూఎస్ నుంచి చమురు దిగుమతులను భారత్ భారీగా పెంచింది. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ ఆ దేశాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ పెరుగుదల కనిపిస్తోందని గణాంకాలు చెప్తున్నాయి.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు యూఎస్ నుంచి ముడిచమురు దిగుమతులు 51 శాతం పెరిగాయి. మరీ ముఖ్యంగా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో యూఎస్ నుంచి ముడిచమురు దిగుమతులు ఏకంగా 114 శాతం పెరిగినట్లు సమాచారం.ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 1.73 బిలియన్ డాలర్ల విలువైన చమురు దిగుమతి చేసుకున్న భారత్.. ఆ తర్వాతి త్రైమాసికంలో 3.7 బిలియన్ డాలర్ల విలువైన చమురును కొనుగోలు చేసింది. ఈ ఏడాది జూన్‌తో పోలిస్తే జులై నెలలో యూఎస్ నుంచి చమురు కొనుగోళ్లు 23 శాతం పెరిగాయని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. గతంలో భారత చమురు కొనుగోళ్లలో యూఎస్ వాటా కేవలం 3 శాతమే ఉండేది. ఇది జులై నెలలో 8 శాతానికి పెరిగింది.ఇక 2025-2026 ఆర్థిక సంవత్సరంలో భారత చమురు దిగుమతులు కనీసం 150 శాతం పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. యూఎస్ నుంచి భారత్ చేసుకునే సహజ వాయువు దిగుమతుల్లో కూడా భారీగా పెరుగుదల కనిపించినట్లు తెలుస్తోంది. గతేడాది 1.41 బిలియన్ డాలర్ల విలువైన సహజ వాయువు కొనుగోలు చేసుకున్న భారత్.. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 2.46 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది ఆరంభం మాత్రమేనని, సహజ వాయువు దిగుమతుల విషయంలో త్వరలోనే యూఎస్-భారత్ మధ్య కీలకమైన కాంట్రాక్ట్ జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఈ దిగుమతులు మరింత పెరిగే అవకాశం ఉంది.

## మరోసారి వడ్డీ రేట్ల తగ్గింపు..!




అధిక వడ్డీ రేట్లను క్రమంగా ఉపశమనం లభించే సంకేతాలు కనబడుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆగస్టు 4 నుంచి 6 వరకు నిర్వహించనున్న మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించొచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అంచనా వేసింది. మరో పావు శాతం తగ్గింపు ద్వారా దీపావళి ముందు రుణ వృద్ధికి మద్దతును ఇచ్చే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇంతక్రితం జూన్‌లో జరిగిన ఎంపీసీ సమీక్షలో కీలక రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించడం ద్వారా రెపోరేటును 5.50 శాతానికి చేర్చింది. ఫిబ్రవరిలోనూ 25 బేసిస్ పాయింట్లు, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు చొప్పున వడ్డీ రేట్లను తగ్గించింది. మొత్తంగా రుణాలపై వడ్డీ ఒక్క శాతం మేర కోత విధించడంతో పాత, కొత్త గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణగ్రహీతలకు కొంత వడ్డీ భారం తగ్గింది. కాగా పలు ప్రయివేటు బ్యాంక్‌లు ఈ ప్రతిఫలాలను ఖాతాదారులకు బదిలీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే రిపోర్టులు వచ్చాయి. "ఆర్థిక సంవత్సరం 2025-26లో పండుగ సీజన్ కూడా ముందస్తుగా ఉండటం వల్ల ఈ నిర్ణయం మరింత ప్రభావవంతంగా ఉండొచ్చు. ఇది వరకు దీపావళి ముందు రేటు తగ్గింపు జరిగినప్పుడు పండుగ సీజన్‌లో రుణ వృద్ధి భారీగా పెరిగింది. 2017 ఆగస్టులో 25 బేసిస్ పాయింట్ల తగ్గింపు తర్వాత దీపావళి నాటికి రూ.1,95,600 కోట్ల అదనపు రుణాల జారీ నమోదయ్యింది. ఇందులో 30 శాతం వ్యక్తిగత రుణాలు చోటు చేసుకున్నాయి." అని ఎస్బీఐ నివేదిక తెలిపింది. ద్రవ్యోల్బణం మరింత తగ్గే వరకు లేదా ఆర్థిక వృద్ధి స్పష్టంగా మందగించే వరకు రేటు తగ్గింపును వాయిదా వేయడం వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తుందని ఎస్బీఐ పేర్కొంది. వేచి ఉండడం వల్ల ప్రయోజనం తక్కువని.. చర్య తీసుకోకపోవడం వల్ల ఉత్పత్తి, పెట్టుబడి విశ్వాసానికి నష్టమని తెలిపింది.

## తగ్గేదేలే అంటున్న బంగారం ధరలు..



బంగారం, వెండి ధరలు చాలా కాలంగా ఎక్కువగానే ఉన్నాయి. అమెరికాలో డాలర్ బలం కారణంగా కొంత ఒత్తిడి ఉంది. కానీ ట్రంప్ వాణిజ్య యుద్ధ విధానం కారణంగా, పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం, వెండిని 'సురక్షిత పెట్టుబడి'గా గమనిస్తున్నారు. అమెరికా విధించిన సుంకాల ప్రభావం ఇప్పుడు బంగారు ఆభరణాల మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. బంగారం ధరలు అకస్మాత్తుగా పెరగడం జరుగుతుంది. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంటుంది. ప్రస్తుతం బంగారం ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ తులం ధర లక్ష రూపాయలకుపైగానే ఉంది. దీంతో సామాన్యుడు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇక వెండి ధర కూడా అందే అది కూడా అందనంత ఎత్తుకు దూసుకుపోతోంది. +గా జోడించకుండానే బంగారం రూ. లక్ష దాటింది. రాబోయే రోజుల్లో బంగారం ధరలు ప్రజలను ఆశ్చర్యపరుస్తాయని, వెండి మరింత చౌకగా మారవచ్చని కొందరు అంటున్నప్పటికీ అదేమి తగ్గకుండా లక్షకుపైగానే దూసుకుపోతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01840 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 వద్ద ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01490 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,040 వద్ద ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01840 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01840 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01840 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 వద్ద ఉంది.ఇక వెండి ధర విషయానికొస్తే కిలో వెండి ధర 1 లక్ష 12,900 రూపాయలు ఉంది.బంగారం, వెండి ధరలు చాలా కాలంగా ఎక్కువగానే ఉన్నాయి. అమెరికాలో డాలర్ బలం కారణంగా కొంత ఒత్తిడి ఉంది. కానీ ట్రంప్ వాణిజ్య యుద్ధ విధానం కారణంగా, పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం, వెండిని 'సురక్షిత పెట్టుబడి'గా గమనిస్తున్నారు. గత 20 ఏళ్లలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. 2005లో 10 గ్రాములకు రూ. 7,638 ఉన్న బంగారం, ఆగస్ట్ 4, 2025 నాటికి రూ.1 లక్ష దాటింది . వెండి కూడా కిలోకు రూ. 1 లక్ష కంటే ఎక్కువగానే ఉంది. అంటే, దీర్ఘకాలికంగా, ఈ రెండు లోహాలు పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చాయి.

## AI ఇప్పుడే అంత సీన్ లేదు..!



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తాజాగా ఏఐ గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సరళమైన కోడింగ్ పనుల్లో ఏఐ మానవులను భర్తీ చేయగలదని, కానీ సంక్లిష్టమైన పనులకు ఇంకా సామర్థ్యం లేదని పేర్కొన్నారు. ఏఐ అభివృద్ధి వేగం ఆశ్చర్యపరుస్తోందని, రానున్న సంవత్సరాల్లో దాని ప్రభావం ఎలా ఉంటుందనేది చర్చనీయాంశమని అన్నారు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఏఐ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవుల సరళమైన పనులలో భర్తీ చేయగలదు, కానీ ఇప్పటివరకు అత్యంత క్లిష్టమైన కోడింగ్ పనులను నిర్వహించడానికి తగినంత సామర్థ్యం లేదని పేర్కొన్నారు. బిల్ గేట్స్ ఒక ఇంటర్వ్యూలో ఏఐ గురించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో ఏఐ ఈ సామర్థ్యాన్ని సాధిస్తుందా లేదా ఇంకా ఒక దశాబ్దం దూరంలో ఉందా అనే దానిపై ఈ రంగంలోని నిపుణుల మధ్య చర్చ ఉందని అన్నారు. అయితే ఏఐ తనను ఆశ్చర్యపరిచే రేటుతో మెరుగుపడుతోందని అని అన్నారు. ప్రాథమిక ఏఐ , ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ మధ్య తేడాను చూపుతూ గేట్స్ ఇలా అన్నారు. "ప్రజలు కోడ్ రాయడం గురించి మాట్లాడుకుంటారు. సరళమైన కోడింగ్ పనులు, నేడు ఏఐ మానవ పనిని భర్తీ చేయగలదు. అత్యంత క్లిష్టమైన కోడింగ్ పనులు, ఇది ఇంకా దీన్ని చేయలేకపోయింది. అది వచ్చే ఏడాది లేదా రెండు సంవత్సరాలలో లేదా పదేళ్ల తర్వాత జరుగుతుందా అని ఈ రంగంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ ఏఐ నన్ను ఆశ్చర్యపరిచే రేటుతో మెరుగుపడుతోంది. ఈ లోతైన పరిశోధన సామర్థ్యం లాంటివి. రోజుకు కొన్ని సార్లు నేను కొన్ని సంక్లిష్టమైన ప్రశ్నలను తీసుకుంటాను, వినోదం కోసం, ఏఐ చాలా మంచి పని చేస్తుందని నేను చూస్తున్నాను, అన్ని పదార్థాలను సేకరించి దానిని తీసుకువచ్చి నేను తెలుసుకోవలసిన వాటిని సంగ్రహించడం." శ్రమ లేదా మానవ సృజనాత్మకతను ప్రత్యామ్నాయం చేయడంలో ఏఐ సామర్థ్యం ఎలా ఉంటుందో వివరిస్తూ గేట్స్ ఇలా అన్నారు. "ప్రజలు చాలా భిన్నమైన నిర్వచనాలను ఉపయోగిస్తారు. టెలిసేల్స్ జాబ్ లేదా టెలిసపోర్ట్ జాబ్ లాంటిది ఏఐ ఎప్పుడు అంత మంచిదో మీరు చెప్పవచ్చు, ఏఐ ఆ పనిని చేయమని చెప్పడం ద్వారా, అది మానవుల కంటే చాలా చౌకగా, ఖచ్చితమైనదిగా ఉంటుంది. కాబట్టి అది నిజంగా శ్రమ ప్రత్యామ్నాయ భాగాన్ని చూడటం. లేదా క్షయవ్యాధికి సహాయపడే కొత్త ఔషధాన్ని కనిపెట్టడం వంటి మానవులు చేసే అత్యంత సృజనాత్మక పనులను మీరు చూడవచ్చు. కాబట్టి ఏఐ మానవులకు దీన్ని పూర్తి చేయడంలో సహాయపడుతుందా లేదా చివరికి మానవులను భర్తీ చేస్తుందా?" పారాలీగల్స్ లేదా ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్లు వంటి నమూనా గుర్తింపుతో కూడిన పాత్రలను ఏఐ ఎలా ప్రభావితం చేస్తుందో, కళాశాలలో చదువుకున్న గ్రాడ్యుయేట్లకు అటువంటి రంగాలలో ఉద్యోగాలు దొరకడం ఎలా కష్టతరం చేస్తుందనే అంశాలపై కూడా గేట్స్ తన అభిప్రాయాలను తెలియజేశారు. "మీరు ఉత్పాదకతను మెరుగుపరిచినప్పుడు, ఎక్కువ సంపాదించవచ్చు. మీరు తక్కువ ఉత్పాదకతను పొందితే, అది చెడ్డది, మీరు ఎక్కువ ఉత్పాదకతను పొందితే, అది మంచిది. అంటే మీరు ఈ వ్యక్తులను చిన్న తరగతి పరిమాణాలను కలిగి ఉండటానికి, ఎక్కువ సెలవులను కలిగి ఉండటానికి లేదా మరిన్ని చేయడానికి సహాయం చేయడానికి స్వేచ్ఛ ఇవ్వవచ్చు.

## బైక్‌ను ఎన్ని కి.మీ తర్వాత సర్వీస్ చేయాలి?



మీరు బైక్ సర్వీసింగ్ కోసం వెళ్ళినప్పుడల్లా సర్వీసింగ్ సమయంలో ఆయిల్ ఫిల్టర్, ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. ఎయిర్ ఫిల్టర్ కూడా మారుస్తారు. ఆయిల్ వేయడమే కాకుండా చైన్ కూడా తనిఖీ చేస్తారు. బైక్ నడుపుతున్నప్పుడు మీరు చాలా విషయాలను గుర్తుంచుకోవాలి. మీరు బైక్ నడుపుతుంటే మీ బైక్‌ను ఎప్పుడు సర్వీస్ చేయించుకోవాలో మీరు తెలుసుకోవాలి. ప్రతి 2000 కి.మీ. కి బైక్ సర్వీస్ చేయాలి. సకాలంలో సర్వీస్ చేస్తే బైక్ పనితీరు, ఇంజిన్ లైఫ్, మైలేజ్ అన్నీ బాగా, బలంగా ఉంటాయి. కొత్త బైక్ మొదటి సర్వీస్ 500-750 కి.మీ. వద్ద చేయాలి. అలాగే ఏదైనా కారణం చేత మీరు 2000 కి.మీలకు సర్వీస్ చేయలేకపోతే ఖచ్చితంగా 2500 కిలోమీటర్ల వద్ద చేయండి. కానీ 2500 కి.మీ. కంటే తరువాత సర్వీస్ చేయవద్దు. మీరు ఇలా చేస్తే క్లచ్ ప్లేట్, పిస్టన్, బైక్ చైన్ కూడా దెబ్బతింటుంది. మీరు బైక్‌ను సకాలంలో సర్వీస్ చేయకపోతే పిస్టన్ దెబ్బతిన్నట్లయితే. దానిని మరమ్మతు చేయడానికి మీకు దాదాపు 3 వేల రూపాయలు, క్లచ్-పిస్టన్ మరమ్మతు చేయడానికి 4500 రూపాయల వరకు ఖర్చవుతుంది. ఇంజిన్ దెబ్బతిన్నట్లయితే మీరు 6 నుండి 7 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. మీరు బైక్ సర్వీసింగ్ కోసం వెళ్ళినప్పుడల్లా సర్వీసింగ్ సమయంలో ఆయిల్ ఫిల్టర్, ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. ఎయిర్ ఫిల్టర్ కూడా మారుస్తారు. ఆయిల్ వేయడమే కాకుండా చైన్ కూడా తనిఖీ చేస్తారు. ఎలక్ట్రికల్ సిస్టమ్, వైరింగ్ కూడా తనిఖీ చేస్తారు. మీ బైక్ ఇంజిన్ చాలా శబ్దం చేస్తుంటే మీరు దానిని సర్వీస్ చేయించుకోవచ్చు. లేదా మైలేజ్ తక్కువగా ఉంటే, అలాగే బైక్ నుండి పొగ వస్తుంటే మీరు వెంటనే బైక్‌ను సర్వీస్ చేయించుకోవాలి.

## అత్యధిక రాబడిని ఇచ్చిన టాప్ 3 మ్యూచువల్ ఫండ్స్




మనలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ప్రధాన కారణం డబ్బు త్వరగా పెరగాలని కోరుకోవడమే. ఒత్తిడి లేకుండా లాభాలు వచ్చేలా ఉండాలని భావిస్తుంటారు. కానీ అనేక మందికి కూడా ఎలాంటి ఫండ్లలో ఇన్వెస్ట్ చేయాలనే విషయాలు తెలియవు. అయితే ఏఎంఎఫ్ఐ (అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా) జూలై 31, 2025 డేటా ప్రకారం, గత ఐదేళ్లలో మంచి రాబడి ఇచ్చిన టాప్ మ్యూచువల్ ఫండ్స్ గురించి ఇక్కడ తెలుసుకుందాం. ఒకవేళ మీరు భారీ రాబడితోపాటు మార్కెట్‌లో హెచ్చుతగ్గులను తట్టుకోగలిగితే ఈ ఫండ్ మీకు సరిపోతుంది. గత ఐదేళ్లలో ఈ ఫండ్ ఏకంగా 40.17% వార్షిక రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ (నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 టీఆర్ఐ) అదే కాలంలో 32.74% ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటి అద్భుతంగా పనిచేసింది. కానీ స్మాల్ క్యాప్ ఫండ్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవనే విషయం గుర్తుంచుకోవాలి. కాబట్టి ఈ ఫండ్ ఎంచుకునేవారు దీర్ఘకాలిక దృష్టిలో ఉండాలి. మిడ్ క్యాప్ ఫండ్స్ అంటే కొంత మందికి అంత ఆకర్షణగా కనిపించకపోవచ్చు. కానీ మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 36.52% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ 30.42% ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటేసింది. స్మాల్ క్యాప్స్ కంటే దీనిలో కూడా కొంచెం రిస్క్ తక్కువగా ఉంటుంది. లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను సాధారణంగా సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. ఎందుకంటే, ఇవి రిలయన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్ లాంటి పెద్ద, బలమైన కంపెనీల్లో పెట్టుబడులు చేస్తాయి. ఈ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 26.21% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ 19.94% ఇవ్వడం విశేషం. కాబట్టి, మీరు స్థిరమైన రాబడి కావాలని చూస్తూ, ఎక్కువ రిస్క్ వద్దనుకుంటే ఈ ఫండ్ బెటర్. అయినా, [illegible] దీన్ని కూడా రిస్క్‌తో కూడినదిగా గుర్తించింది. ఎందుకంటే ఇది ఈక్విటీ ఫండ్.

వార్తాతరంగాలు
మంగళవారం 05 ఆగస్టు 2025

# చారిత్రాత్మక ఉద్యమానికి సిద్ధం

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 4 (స్మై న్యూస్ ):**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ యువతకు రైతులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని త్వరలో బిజెపి ఆధ్వర్యంలో చారిత్రాత్మక ఉద్యమాలకు సన్నద్ధం అవుతున్నట్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఇస్తామన్న నిరుద్యోగ భృతి చెల్లించకపోవడంతో ఆ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం జరిగిందని విమర్శించారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యువజన డిక్లరేషన్ పేరుతో యువతకు ఇచ్చిన హామీలు రైతులకు మరియు సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాన్ని గద్దె నేక్కిస్తే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమలు చేయడం లేదని రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లాంటి మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని అన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల కాంగ్రెస్ విజయం తథ్యం

**కొత్త అరవింద్ కుమార్ రెడ్డి**



**దేవరకద్ర, కౌకుంట్ల ఆగస్టు 4 (స్మై న్యూస్):** కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల, అప్పంపల్లి, రాజోలి గ్రామాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సమన్వయ కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గెలిపి తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ విజయ సారధి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి , సద్దాం, ముచ్చింతల, అప్పంపల్లి, రాజోలి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, యువజన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు సన్మానం



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్మై న్యూస్):**నేషనల్ డెవలప్మెంట్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఆధ్వర్యంలో, వివర్ సర్వీసింగ్ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ జాకార్డ్స్ సబ్సిడీపై లబ్ధి పొందిన గద్వాలకు చెందిన 8 మంది చేనేత కార్మికులకు కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం......జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం కు చెందిన ఎనిమిది మంది చేనేత కార్మికులకు ఎన్ హెచ్ డి సి. వీవర్స్ సర్వీసింగ్ సెంటర్ హైదరాబాద్ వారిచే ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గద్వాల్కు చెందిన ఎనిమిది మంది చేనేత కార్మికులు ఎలక్ట్రానిక్ జాకార్డు సబ్సిడీపై లబ్ధి పొందారు. వారు ఎలక్ట్రానిక్ జాకార్డ్స్ ద్వారా గద్వాల చేనేత చీరలను ఉత్పత్తి చేస్తున్నారు. అందుకుగాను వీవర్ సర్వీసింగ్ సెంటర్ హైదరాబాద్ వారు శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్ అండ్ కల్చరల్ సొసైటీ హైదరాబాద్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గద్వాల పట్టణానికి చెందిన భావండ్ల శ్రీహరి,ఎస్. శివశంకర్, ఏ.టి. శ్రీను, ఏ .సరిత, హిమబిందు, మల్లికార్జున్, వెంకటేష్ ,కే. రాధలకు కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నిఫ్ట్ డైరెక్టర్ మాలిని ,చేనేత కార్మిక సంఘం నాయకులు అక్కల శాంతరాం, బుధర్పు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కాలనీలకు మంచినీరు సరఫరా కావాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మిషన్ భగీరథ, మున్సిపల్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

**షాద్ నగర్ 4(స్మైన్యూస్ )**పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలకు ఆయా ప్రాంతాలకు మిషన్ భగీరథ నీరు అందే విధంగా చొరవ చూపాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత రెడ్డి సమక్షంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల అనేక కాలనీలలో తను పర్యటించిన సందర్భంగా మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పట్ల కొన్ని సమస్యలు తన దృష్టికి తెచ్చారని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. సమస్యలు చిన్నవిగా ఉన్నప్పుడే వాటిని గుర్తించి పరిష్కరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవని ఆయన సూచించారు. ఆయా కాలనీలకు మంచినీటి సరఫరా అందించే విషయంలో అధికారులు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకూడదని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని పరిగి రోడ్డులో డివైడర్ ఏర్పాటు వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని అదే విధంగా విద్యుత్ కాంతులకు అనుగుణంగా ఆ ప్రాంతాన్ని ముస్తాబు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు విస్తరణ ప్రకారం నాలుగు కోట్ల రూపాయల నిధులతో ఈ రోడ్డును ముస్తాబు చేయాలని అధికారులను సూచించారు..

# సికిల్ సెల్ వ్యాధి గురించి సమాజ అవగాహన పెంచాలి

**డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం హెచ్**

**కొత్తగూడెం ఆగస్ట్ 4 ( స్మై న్యూస్):**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం %ఉ% హెచ్ ఓ ,పర్యవేక్షక సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి బాధ్యత తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు.సికిల్ సెల్ వ్యాధి గురించి సమాజ అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఆమె హైలైట్ చేశారు.సిబ్బందిని అట్టడుగు స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అదనంగా, పోషక ఆరోగ్య ప్రయోజనాల కోసం మునగ (మునగకాయ) మొక్కల ప్రోత్సాహాన్ని ఆమె ప్రోత్సహించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పుల్లా రెడ్డి, డాక్టర్ తేజశ్రీ, ఎండీ ఫైజ్ మోహి ఉద్దీన్ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్ సి లు) నుండి పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

# మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోల్ దాస్ రాము.**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 4 (స్మై న్యూస్)** రాష్ట్రంలో రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని రేవంత్ రెడ్డి సర్కారు కూడా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పోల్ దాస్ రాము మండిపడ్డారు సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రకటించడంతోపాటు రైతులు పండించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ను అమలు చేస్తామని ప్రకటించి పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రైతులకు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని 30% పైగా పెండింగ్లో ఉన్నాయని వివరించారు. రైతులు పండించిన పంటలకు రాష్ట్రంలో ధరల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి రైతులు విక్రయించే నాటికి మేలు జరిగే విధంగా ధరలను ఉంచాలని కోరారు. 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఆత్మ విమర్శన చేసుకోవాలని ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో 420 హామీలు అమలు కావడం లేదని విరుచుకుపడ్డారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు మూడు విడుదలుగా వారి ఖాతాలో డబ్బులను జమ చేయడం జరుగుతుందని రైతుల ప్రయోజనాలకు అనేక పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రంలో వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కొమ్ముల సత్యనారాయణ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ బాలస్వామి ప్రసాద్ శివ రాము తదితరులు పాల్గొన్నారు

# సిద్ధాపూర్ భూముల అవకతవకలపై సంచలనం

**రూ. 9 కోట్ల అవినీతిపై ప్రభుత్వ అస్త్రం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" జోక్యంతో వెలుగులోకి అక్రమాలు**

**సిద్ధాపూర్ భూ అక్రమాలపై ఎమ్మెల్యే శంకర్ పలుమార్లు సీఎం, మంత్రి, కలెక్టర్ లకు ఫిర్యాదు**

**80 మంది రైతులకు రెవెన్యూ నోటీసులు**

**సిద్ధాపూర్ భూసేకరణలో పూర్తికావచ్చిన విచారణ**

**అక్రమార్కుల ఆస్తులను అటాచ్ చేసేందుకు రంగం సిద్ధం**

**పరిహారం రికవరికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు**

**అక్రమార్కులను వదలబోమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరికలు**

**ఫుడ్ ప్రాసెసింగ్ భూముల పేరిట దోచుకున్నది ఎవరు..? దాచుకున్నది ఎవరు..?**



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్4 (స్మైన్యూస్)** నియోజక వర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 2020లో కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో టీజీఐఐసీకి కేటాయించిన భూసేకరణలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెలుగు చూడడంతో దీనిపై స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా పోరాటం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ లను పలుమార్లు కలిసి విచారణకు పట్టు పట్టిన నేపథ్యంలో ఎట్టకేలకు ఫలితం లభిస్తుంది.

గత ప్రభుత్వం అప్పట్లోనే రైతులు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు భూసేకరణ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా చేపట్టడం లేదంటు ఆర్డీఓ, తహసీల్దార్ల తీరును నిరసిస్తు కార్యాలయాల ముందు భారీ ఎత్తున ఆందోళనలు చేపట్టీన సంగతి విధితమే. షాద్ నగర్ నియోజకవర్గంలో అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసి భూపరిహారం డబ్బులను దోచుకున్నారని అప్పటి ఉద్యమకారుడు సిద్దాపురానికి చెందిన శేఖర్ రెడ్డి ఆరోపించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేరుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భూసేకరణలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని కొన్ని సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు పారదర్శకంగా విచారణ జరపాలని అప్పట్లో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ఆసైన్డ్ భూములు 330.34 ఎకరాలను సేకరించి టీజీఐఐసీకు బదలాయింపు గత ప్రభుత్వం 2020లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం సిద్ధాపూర్ గ్రామంలో సర్వే సంబర్లు 252, 278, 361లో ఉన్న ప్రభుత్వ, ఆసైన్డ్ భూములు 330.34 ఎకరాలను సేకరించి టీజీఐఐసీకు బదలాయించింది. ఇందులో సుమారు 97.24 ఎకరాలు ప్రభుత్వ పాలం కాగా 160 ఎకరాలు అసైన్డ్, మిగతా 73.1 ఎకరాలు ఖాళీగా ఉంది. దీనికి గాను అప్పటి ప్రభుత్వం ఆసైన్డ్ రైతులకు ఎకరానికి రూ. 10 లక్షల 30 వేలు పరిహారంగా అందజేసింది. ఈ పరిహారాల్లో పాపం ప్రజ్వరిల్లిందని ఎమ్మెల్యే శంకర్ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు ఈ పాపాల పుట్ట పగిలిందని ఇప్పుడు అంటున్నారు.

**80 మంది రైతులకు నోటీసులు జారి**

రెవెన్యూ అధికారులు సిద్ధాపూర్ భూసేకరణ పరిహారంలో పలు ఆరోపణలు ఉన్న 80 మందికి ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న రైతులు మూడు రోజుల్లోగా తాము పరిహారం పొందిన పొలం, ఇతర వివరాలను రెవెన్యూ అధికారులకు వివరించాలని సూచించారు. రికార్డుల ఆధారంగా రైతులు చెప్పే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అధికారులు పరిహారం పొందిన రైతు అర్హులా కారా అనే వివరాలను తవ్వి తీశారు. వారికి నోటీసులు ఇచ్చి విచారణ పూర్తి చేసి అనర్హులుగా గుర్తించిన అధికారులు రైతుల నుండి పరిహారం రికవరి చేయడానికి ఇపుడు రంగం సిద్ధం చేస్తున్నారు. ఒక వేళ పరిహారం పొందిన రైతులు తిరిగి ప్రభుత్వానికి డబ్బులు ఇవ్వని పక్షంలో వారు పొందిన డబ్బులకు సమానమైన వారి ఆస్తిని సైతం అటాచ్ చేసే అవకాశాలను అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. అధికారులు భూసేకరణలో సుమారు రూ.9 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు గుర్తించారని విశ్వసనీయ సమాచారం.

**అసలుకు ఎసరు.. కొసరుకు డబ్బుల**

ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ కోసం సేకరించిన మొత్తం 330,34 ఎకరాల్లో కేవలం 150 నుండి 160 ఎకరాల్లో మాత్రమే ఆసైన్డ్ రైతులు ఉన్నారు. అయితే అసలు రైతు కన్నా కొసరు రైతులు ఎక్కువగా పుట్టుకొచ్చారు కాదు కాదు కాదు పుట్టించారు. ఈ విస్తీర్ణానికి మాత్రమే రైతులకు పరిహారం అందించాలి. కానీ అధికారులు మాత్రం 240 ఎకరాలకు పరిహారం అందించినట్లు రికార్డుల్లో పేర్కొంటున్నారు. ఇప్పటికీ సుమారు 15 మంది ఆసైన్డ్ రైతులు తాము సాగు చేస్తున్న 25 ఎకరాలకు ఇప్పటికీ పరిహారం అందలేదు. దీంతో వారు నేటికీ ఇదే పొలాల్లో సాగుచేస్తు కబ్జాలో ఉన్నారు. మరికొంత మంది రైతులకు రికార్డు ప్రకారం 3 ఎకరాలు ఉంటే వారికి 1 ఎకరానికి మాత్రమే పరిహారం. అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అసైన్డ్ పట్టాలు, కబ్జాలో లేని వారికి మాత్రం రెండు, మూడెకరాలకు కూడా పరిహారం అందినట్లు ఆరోపణలు ఉన్నాయి.అధికారుల తీరుతో నిజమైన అసైన్ రైతులకు అన్యాయం జరిగిందని వాపోతున్నారు.గతంలో సిద్ధాపూర్ గ్రామంలో చేపట్టిన భూసేకరణలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో 30 మంది రైతులకు నోటీసులు జారీ చేశాం వారిని విచారించి పూర్తి వివరాలు పరిశీలించడం జరిగింది. దాదాపుగా విచారణ చివరి దశకు చేరుకుంది. అనర్హులుగా గుర్తించిన వారి నుండి డబ్బులను రికవరి చేసేందుకు చర్యలు. తీసుకుంటున్నాం. –అసైన్డ్ పట్టాలు, కబ్జాలో లేని వారికి మాత్రం రెండు, మూడెకరాలకు కూడా పరిహారం అందినట్లు ఆరోపణలు ఉన్నాయి.అధికారుల తీరుతో నిజమైన ఆసైన్డ్ రైతులకు అన్యాయం జరిగిందని వాపోతున్నారు.

**ఆర్డీవో సరిత ఏమన్నారంటే..?**

గతంలో సిద్ధాపూర్ గ్రామంలో చేపట్టిన భూసేకరణలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో 80 మంది రైతులకు నోటీసులు జారీ చేశామని షాద్ నగర్ ఆర్డీవో ఎన్ ఆర్ సరిత తెలిపారు. రైతులను విచారించి పూర్తి వివరాలు పరిశీలించడం జరిగిందనీ, విచారణ చివరి దశకు చేరుకుందనీ ఆనర్హులుగా గుర్తించిన వారి నుండి డబ్బులను రికవరి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు. దాదాపు 9 కోట్ల రూపాయల అవకతవకలు జరిగాయని ఆమె పేర్కొన్నారు.

**ప్రభుత్వం ఎవరిని వదలదు – షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

గత ప్రభుత్వం సిద్ధాపూర్ ప్రాంతంలో చేపట్టిన అసైన్డ్ భూసేకరణలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందరు నాయకులు కుట్రతో తప్పుడు జాబితాను తయారు చేసి పరిహారాన్ని కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయనీ ప్రస్తుతం విజిలెన్స్, ఇతర శాఖల అధికారులకు విర్యాదు చేశాం అన్నారు. భూసేకరణపై విచారణ ఇప్పటికే పూర్తయిందని, అనర్హులుగా గుర్తించిన వారి నుండి అధికారులు పరిహారంను రీకవరి చేయనున్నారనీ, ప్రభుత్వం అక్రమాలు చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టబోదని వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు..

# విద్యార్థినీలకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్





**నారాయణపేట ఆగస్టు 4 (స్మైన్యూస్)** సోమవారం ధన్వాడ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివరాలు, పాఠశాల వివరాలు, స్టాఫ్ వివరాలు, మధ్యాహ్న భోజనం వివరాలను తదితర రిజిస్టర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకోని రావాలని ఎస్. ఓ. గంగమ్మ ను ఆదేశించారు. విద్యార్థినిలు 85% మాత్రమే ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదయినందుకు ప్రత్యేక అధికారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి 100% నమోదు చేసుకుంటూ విద్యార్థులను కూడా 100% నమోదు చేయాలని సూచనలు ఇచ్చారు.అనంతరం దన్వాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి స్టాఫ్ వివరాలు ప్రతిరోజు ఓపి ఎంత వస్తుందో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని అడగగా ఐదు ఉన్నాయని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. పీహెచ్ నర్సుకి మెమో జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏఎంసి , పీఎం ఎస్ఎంఎ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయిదు క్యాంపులను నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం వ్యాక్సిన్ రూమ్ లేబర్ రూమ్, హోమియో డిస్పెన్సరీ తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. ఓ. గోవింద్ రాజ్, మండల్ ఎడ్యుకేషన్ అధికారి,తాసిల్దార్ సింధుజ ఎంపీడీవో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు చేరువలో రైతన్నకు నేస్తమై నిలుస్తున్న యంత్ర పరికరాలు



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్మై న్యూస్):**రైతన్న తోడుగా ప్రతి పంట సాగు లో అత్యధునిక పరికరాలతో విత్తనం వేసే యంత్రం నుండి కలుపు తీసే యంత్రం వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలలో అతి తక్కువ ధరలో రైతన్నకు ఆసరాగా నిలుస్తున్న బాలు అటోవర్క్స్ షాప్ మన ఐజా పట్టణం లో అందుబాటులోకి వచ్చింది.కలుపు తీసే యంత్రాలు విత్తనం నాటే యంత్రాలు స్ప్రే యంత్రాలు గడ్డికోసే యంత్రాలు పశువులకు మేతను కట్ చేసే యంత్రాలు అతి తక్కువ ధరలో 1 సంవత్సరాల గ్యారంటీ 1 సంవత్సం వారంటీ తో రైతులకు అందుబాటులో వరమై నిలుస్తున్న ఐజా బాలు ఆటోవర్క్స్ ప్రతి రైతు చూసి వీలైతే వెళ్లి మీకు కావాల్సిన యంత్రాన్ని మీ సాగులో భాగంగా నచ్చితే కొనగలరని కోరుతున్నారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు:

**ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో**





**చిన్న చింతకుంట ఆగస్ట్ 4 (స్మై న్యూస్):**చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన మహబూబ్ నగర్ జిల్లా బిజెపి సోషల్ మీడియా మాజీ కన్వీనర్ జెట్టేం మహేష్ తో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన జెట్టేం శ్రీను, గణేష్ పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మదనాపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసు రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ భాస్కర్ తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్ అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.

# కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర

**ఒక్కరోజే రూ.665.81కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**ఆదర్శ నియోజకవర్గాల నిలిపేందుకు అనునిత్యం తపిస్తున్నా**

**రహదారులు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించను**

**అభివృద్ధి పనుల నాణ్యతాలోపం, జాప్యాన్ని సహించబోను**

**పనులు త్వరితగతిన పూర్తిచేయించే బాధ్యత అధికారులకే**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**





**కొత్తగూడెం ఆగస్ట్4( స్కై న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో కొత్తగూడెం చుంచుపల్లి సుజాతనగర్లలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జాతరను తలపించాయి. మూడు మండలాల పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్, సిఆర్ఆర్, ఎస్సిపి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో జెన్కో సిఆర్ఆర్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న బిసి బాలికల భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని, లక్ష్మిదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5కోట్లు, చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ.87.37లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు, శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నాని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు, బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్, గ్రామపంచాయతి, ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిఏ అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 43 ఫిర్యాదులు



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్కై న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ ద్వారా చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరు కీలక సూచికలలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గారిని శనివారం గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ద్వారా రాజ్ భవన్ లో అవార్డు పొందిన సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గద్వాల లారీ ఓనర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం హాజరైన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 4(స్కై న్యూస్):**గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల లారీ ఓనర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.గద్వాల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పచ్చర్ల శ్రీధర్ గౌడ్ మరియు నూతన కార్యవర్గం ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది.నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్షులకు కార్యవర్గానికి ఎమ్మెల్యే గారు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే కి నూతన అధ్యక్షుడు కార్యవర్గం శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ శ్రీను ముదిరాజ్, తుమ్మల నరసింహులు యాదవ్, నాయకులు నజీర్ అహ్మద్, నూతన కార్యవర్గం సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి కి వచ్చే పిర్యాదులకు అధిక ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**నేడు ప్రజావాణికి (82) ఫిర్యాదులు**





**షాద్నగర్ 4(స్కైన్యూస్):**ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (82) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రెవెన్యూ శాఖ 57, ఇతర శాఖలకు %-% 25, మొత్తం 82 దరఖస్తులు అందాయి.**

అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ హాస్టల్స్ , పాఠశాల విద్యార్థులకు అందించే ఆహారాన్ని తయారు చేసే చోటు, వంటగది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు చలో బుర్గుల

**షాద్ నగర్ నియోజకవర్గ దళిత సంఘాల ఆధ్వర్యంలో పిలుపు**

**దళిత సంఘ నాయకులు సింగపాగ జంగయ్య**



**షాద్నగర్ 4(స్కైన్యూస్):**చలో బూర్గుల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దళిత సంఘాలను దళిత సంఘ నాయకులు సింగపాగ జంగయ్య కోరారు.ఈ సందర్భంగా సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ రేపు షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో దళిత ఇండ్ల చుట్టూగా కంచెలు వేసి వారి రాకపోకడలను అడ్డుకొని కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసేంత వరకు దళిత ఇండ్లకు దారిని వదిలేంతవరకు ఎటువంటి న్యాయ పోరాటయినికైనా సిద్ధపడతామని తెలియజేస్తూ ఇట్టి విషయంపై ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతు రేపు ఛలో బూర్గుల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి దళిత సంఘాల నాయకులను కోరారు.

# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి



**షాద్నగర్ 4(స్కైన్యూస్:**రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్ అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా గతంలో అదనపు కలెక్టర్ గా పని చేసిన ఎం.వి.భూపాల్ రెడ్డి ఏసీబీ కేసులో అరెస్ట్ కావడంతో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ గారికి ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగినది. ప్రస్తుతం ప్రతిమా సింగ్ మెటర్నిటీ సెలవులో వెళ్లడంతో ప్రభుత్వం హెచ్ఎండీఏ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్డీగా పని చేస్తున్న శ్రీ కె.చంద్రా రెడ్డిని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి సోమవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

# పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

**ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**



**చిన్న చింతకుంట ఆగస్టు 4 (స్కై న్యూస్):**చిన్న చింతకుంట మండల కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో చిన్న చింతకుంట మండలంకు చెందిన వివిధ గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన, చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.పదేళ్లుగా అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయలేదని, ఒక్క రేషన్ కార్డ్, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశామని అన్నారు.ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు.పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు.నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు.తదనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకురాలు మంజులకు జిల్లా ప్రెస్ క్లబ్ పరామర్శ

**ఆర్థిక సహాయాన్ని అందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్**



**కొత్తగూడెం ఆగస్టు 4 (స్కై న్యూస్ ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రైటర్ బస్తి నందు జాడి మంజుల ఉద్యమ నాయకులను పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ సభ్యులు.గత కొంతకాలంగా గుండె కాలేయ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో హైదరాబాద్ మహావీర్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉన్నట్టు తెలిసిన సమాచారం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు, జాడి మంజులను కలిసి ఆమె ఆరోగ్య సమాచారం తెలుసుకుని పరామర్శించినారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్న కుమార్ మాట్లాడుతూ జాడి మంజుల ఎన్నో ప్రగతిశీల ఉద్యమాలు చేసిందని ఈ సమాజ స్త్రీల మార్పుకు తన వంతు ఆమె కృషి చేసిందని ఇటువంటి పరిస్థితి రావడం బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాడి మంజులకు ప్రెస్ క్లబ్ తరపున కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ సెక్రెటరీ ముత్యాల రాజేష్, జక్కుల పాల్గొన, కత్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం ఆదేశం**



**నారాయణపేట ఆగస్టు 4( స్కై న్యూస్)** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో లిఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారులు రాగా అందులో 09 ల్యాండ్ ఇష్యూస్,02 ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి, 02 డబ్బులకు సంబంధించినవి, 01 ఫైనాన్స్ కు సంబంధించినవి రాగా అర్జీ దారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చెరువ చేయడమే లక్ష్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ఫిర్యాదులను ఆన్లైన్లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పి తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# సిటీలో సిగ్నల్ ఫ్రీ అడుగులు

**హైదరాబాద్, ఆగస్టు 4:** హైదరాబాద్ కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి రూ.1090 కోట్లతో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించడానికి జీహెచ్ఎంసీ సిద్ధమవుతోంది. ఎకో సెన్సిటివ్ జోన్ దెబ్బతినకుండా కొత్త డిజైన్లను రూపొందించారు. ఈ ప్రాజెక్టు కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉండగా.. వాటిలో సగాన్ని తిరిగి నాటుతారు. మరోవైపు.. ఏఓసీ రోడ్ల సమస్యకు పరిష్కారంగా 6 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌కు టెండర్లు పిలిచారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నగరంలో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్యగా మారింది. కొన్ని ప్రాంతాల్లో అయితే కి.మీ మేర సిగ్నళ్ల వద్ద బారులు తీరాల్సిన పరిస్థితి. పెరుగుతన్న నగర జనాభా, వాహనాల వినియోగం పెరగటంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. దీంతో నగరంలో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, రహదారుల నిర్మాణానికి తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఇవి అందుబాటులోకి రావటమే కాకుండా ట్రాఫిక్ కష్టాలను దాదాపుగా తీరుస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్ నడిబొడ్డున కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు అందుబాటులోకి రానున్నాయి. కాసు బ్రహ్మానంద రెడ్డి (కేబీఆర్) పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కీలక ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. సుమారు రూ.1090 కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనులను చేపట్టేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిద్ధమవుతోంది. గతంలో ఈ ప్రాజెక్టుపై దాఖలైన న్యాయస్థాన కేసులన్నీ కొలిక్కి రావడంతో, కొత్త డిజైన్లతో ఈ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో %బా=ఞా% కింద రూపొందించిన డిజైన్ల ప్రకారం పనులు చేపడితే, పార్కు చుట్టూ ఉన్న ఎకో సెన్సిటివ్ జోన్ దెబ్బతింటుందని, పెద్ద సంఖ్యలో చెట్లను తొలగించాల్సి వస్తుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అనేక కేసులు కూడా నమోదయ్యాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ప్రభుత్వం పాత డిజైన్లను మార్చి కొత్త ప్రణాళికలను రూపొందించింది. కొత్త డిజైన్ల ప్రకారం.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు సెన్సిటివ్ జోన్‌కు దూరంగా ప్రస్తుతం ఉన్న రోడ్డుపైనే నిర్మిస్తారు. ఈ మార్పుల వల్ల పర్యావరణానికి జరిగే నష్టం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ కొత్త డిజైన్ల అమలు కోసం మొత్తం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని జీహెచ్ఎంసీ



ముఖ్య ఇంజినీరు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇందులో సగం చెట్లను వేర్వేరు ప్రాంతాల్లో తిరిగి నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించడం ఒక పెద్ద సవాలుగా మారింది. పార్కు చుట్టూ ఉన్న ఆరు కూడళ్ల వద్ద దాదాపు 307 ఆస్తులను సేకరించాల్సి ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయితే పనులు వెంటనే ప్రారంభమవుతాయి. హైదరాబాద్‌లో మరో ముఖ్యమైన ట్రాఫిక్ సమస్య అయిన ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ రోడ్ల సమస్యకు కూడా ప్రభుత్వం పరిష్కారం చూపుతోంది. రక్షణశాఖ తరచుగా ఈ రోడ్లను మూసివేయడం వల్ల సికింద్రాబాద్, మల్కాజిగిరి ప్రాంతాల మధ్య రాకపోకలు నిలిచిపోతుంటాయి. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు, 6 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు సీఈ భాస్కర్ రెడ్డి వెల్లడించారు. ఈ కారిడార్ పూర్తయితే.. ఏఓసీ రోడ్లతో సంబంధం లేకుండా రాకపోకలు కొనసాగించవచ్చని ఆయన తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, ప్రజలకు ప్రయాణాలు సులభతరం అవుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

**12 ఏళ్ల తర్వాత మోక్షం**

హైదరాబాద్ నగరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి ట్రాఫిక్ రద్దీ. ముఖ్యంగా బేగంపేట రోడ్డు %-% రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ వంటి రద్దీగా ఉండే మార్గాల్లో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతుంటారు. ఈ ఏరియాలను ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా చెబుతుంటారు. ఇక ఈ సమస్యకు పరిష్కారంగా.. దాదాపు పుష్కర కాలం నాటి (12 సంవత్సరాల) ప్రతిపాదనలు తిరిగి పట్టాలెక్కాయి. ఎస్పీ రోడ్డు %-% నెక్లెస్ రోడ్డును కలుపుతూ పాటిగడ్డ మీదుగా ఒక ఆర్ఓబీ (ఫ్లైఓవర్) నిర్మాణానికి జీహెచ్ఎంసీ , దక్షిణ మధ్య రైల్వే అంగీకారానికి వచ్చాయి. ఇది నగర ట్రాఫిక్ చిక్కులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఆర్ఓబీ ప్రతిపాదన ఇవాళ నిన్నటిది కాదు. నగరంలో మెట్రో రైలు పనులు ప్రారంభం కావడానికి ఎంతో కాలం ముందే దీని గురించి చర్చ జరిగింది. అప్పట్లో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం కేవలం రూ. 25 కోట్లు మాత్రమే. అయితే.. వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, సహకార లోపం కారణంగా ఈ ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. ఇప్పుడు.. పెరిగిన నిర్మాణ వ్యయాలు, భూసేకరణ వంటి అంశాలతో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 80 కోట్లకు చేరింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బేగంపేట వైపు నుంచి ఖైరతాబాద్, సెక్రటేరియట్ వైపు వచ్చే వారికి ఎంతో సమయం ఆదా అవుతుంది. అలాగే.. సెక్రటేరియట్ %-% ట్యాంక్‌బండ్ %-% ప్యారడైజ్ మార్గానికి ఇది ఒక ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్య, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యవసరం. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఫ్లైఓవర్ పనులు పూర్తయితే ఎస్పీ రోడ్డుతో పాటు ఎంజీ రోడ్డులో కూడా ట్రాఫిక్‌కు ఎంతో ఉపశమనం కలుగుతుంది. మెహిదీపట్నం %-% సికింద్రాబాద్ మధ్య రాకపోకల సమయం సైతం గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలోనే రైల్వే శాఖ నుంచి అనుమతులు ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు. దాదాపు 7.5 మీటర్ల వెడల్పుతో ఉండే ఈ ఫ్లైఓవర్‌పై రెండు వైపులా క్యారేజ్‌వేలు, ఫుట్‌పాత్‌లు, సెంట్రల్ మీడియన్‌లు ఉండేలా గత ప్రతిపాదనలు ఉన్నాయి. అవసరాన్ని బట్టి డిజైన్‌లో మార్పుచేర్పులు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 2009లో జరిగిన ఉమ్మా సమావేశంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ చెరి సగం వ్యయాన్ని భరించాలని, పనులు హెచ్ఎండీఏ చేపట్టాలని నిర్ణయించారు. అయితే.. నిధుల కేటాయింపులో జాప్యం, బాధ్యతల బదిలీ సమస్యలతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. చివరకు, మెగాసిటీ ప్రాజెక్ట్ కింద చేపట్టాలనుకున్నా అదీ కార్యరూపం దాల్చలేదు.

## బాపట్ల జిల్లా బల్లికురవలో ఘోర ప్రమాదం

**గ్రానైట్ క్వారీలో బండరాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం**
**పదిమందికి తీవ్రగాయాలు.. నలుగురి పరిస్థితి ఆందోళనకరం**



**బాపట్ల ఆగస్టు 4:** బాపట్ల జిల్లా బల్లికురవలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గ్రానైట్ క్వారీలో బండరాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం చెందారు. ఇప్పటివరకు నాలుగు మృతదేహాలు వెలికితీశారు. బండరాళ్ల కింద చిక్కుకున్న మరో ఇద్దరి మృతదేహాలను బయటకు తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో క్వారీలో 16 మంది కార్మి కులు పనిచేస్తున్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో 10 మంది కార్మికులను మెరుగైన వైద్యం నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి తరలి ంచారు. వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. క్వారీ యాజమాన్యం భద్రతా చర్యలు చేపట్టలేదని అధికా రులు ప్రాథమికంగా నిర్ధారించారు. పదహారు మంది కార్మికులు క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో ఆరుగురు కార్మికులు రాళ్ల కింద పడి నలిగిపోయారని వివరించారు. చనిపోయిన వారంతా ఒడిశాకు చెందిన వారని అధికారులు తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు అధికారుల నుండి వివరణా త్మక నివే దికను కోరారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య సంరక్షణ అందించాలని ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. క్వారీ కూలి ప్రాణనష్టం తనను తీవ్రంగా కలచివేస్తుందని మంత్రి నారా లోకేష్ అన్నారు. 'ప్రభుత్వం మృతుల కుటుం బాలకు అండగా నిలుస్తుంది' అని ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. బాధితులకు ఉత్తమ వైద్య సంరక్షణ అందించాలని అధికారులను కోరారు. కలెక్టర్ మురళి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. రక్షణ, సహాయ చర్యలను పర్యవేక్షించాలని ఉమ్మడి, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు.

## హైదరాబాద్ అంతర్జాతీయ ఫార్మా కంపెనీలకు గమ్యస్థానం: శ్రీధర్ బాబు



**హైదరాబాద్ ఆగష్టు 4:** అమెరికాకు చెందిన లిల్లీ ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ ఫార్మా కంపెనీని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో సిఎం, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, రాష్ట్రంలో ఫార్మా కంపెనీలకే ప్రత్యేకమైన జినోమ్ వ్యాలీ ఉందని తెలియజేశారు. మెడ్ టెక్నాలజీకి రాష్ట్రం ప్రత్యేకమైన హబ్ గా ఎదుగుతోందని, అంతర్జాతీయ ఫార్మా కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా ఉందని ప్రశంసించారు. హైదరాబాద్ లో అత్యాధునికమైన కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉందని, ఏఐ టెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. హైదరాబాద్ లో ఇప్పటికే చాలా అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయని, ఇప్పుడు మరికొన్ని అంతర్జాతీయ సంస్థలు జతకలవడం సంతోషకరంగా ఉందని కొనియాడారు. పరిశ్రమలకు, పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించామని పేర్కొన్నారు. గత 19 నెలల్లో తెలంగాణ రూ.3.2 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించిందని, కొత్త పెట్టుబడుల సాధనలో గుజరాత్, తమిళనాడు తర్వాత తెలంగాణ నిలిచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. జినోమ్ వ్యాలీ, మెడ్ టెక్ పార్కును మరింత విస్తరించే ప్రణాళికలతో ఉన్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గోల్ఫ్ రిసార్ట్ వద్ద భారీ భద్రతా వైఫల్యం

**ట్రంప్ గోల్ఫ్ క్లబ్‌వైపు దూసుకొచ్చిన విమానం.. రంగంలోకి దిగిన ఫైటర్ జెట్స్**

**న్యూ ఢిల్లీ ఆగష్టు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గోల్ఫ్ రిసార్ట్ వద్ద భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. భారీ భద్రతా వైఫల్యం.. ట్రంప్ గోల్ఫ్ క్లబ్‌వైపు దూసుకొచ్చిన విమానం.. రంగంలోకి దిగిన ఫైటర్ జెట్స్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గోల్ఫ్ రిసార్ట్ వద్ద భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. న్యూజెర్సీ లో గోల్ఫ్ క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ఓ ప్రయాణికుల విమానం దూసుకొచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఫైటర్ జెట్స్ రంగంలోకి దిగాయి. ఫాక్స్ న్యూస్ ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం 12:50 గంటల ప్రాంతంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. బెడ్‌మినిస్టర్‌లోని ట్రంప్ గోల్ఫ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ప్రయాణికుల విమానం ఒక్కసారిగా దూసుకొచ్చింది. విమానం రాకను గమనించిన ఫైటర్‌జెట్స్ వెంటనే రంగంలోకి దిగి ఆ విమానాన్ని అడ్డుకున్నాయి. ఓ రకమైన జ్వాలతో ప్రయాణికుల విమానం పైలట్‌ను అప్రమత్తం చేశాయి. దాన్ని నోఫ్లై జోన్ నుంచి పంపించేశాయి. ఆ సమయంలో అధ్యక్షుడు ట్రంప్ గోల్ఫ్ క్లబ్ రిసార్ట్‌లోనే ఉన్నారని నార్త్ అమెరికన్ ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ )ను ఊటంకిస్తూ ఫాక్స్ న్యూస్ నివేదించింది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొంది.

## కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రీ షెడ్యూలింగ్..

**కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వివరణ**



**ఢిల్లీ:** లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు ( గురించి మాట్లాడారు. ఎంపీ చామల అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశం పరిశీలిస్తామని పంకజ్ చౌదరి తెలిపారు. రుణాల చెల్లింపు రీ షెడ్యూల్ మార్పు చేస్తే, ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతాను స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని గుర్తుచేశారు కేంద్రమంత్రి పంకజ్ చౌదరి. కాళేశ్వరం ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌లో రుణాలు ఇచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. పీఎఫ్సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ లాంటి వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయని.. వారికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు. రుణాల చెల్లింపు షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతాను స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు తగ్గుతుందని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు.

## తల్లిపాలు అమృతంలా పనిచేస్తుంది

**స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్.ఆర్. వి.కుమార్**




శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్విమ్స్ పీడియాట్రిక్స్ మరియు గైనకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 1 శ్రీ పద్మావతి హాస్పిటల్ పీడియాట్రిక్స్ ఓ . పి విభాగం మొదటి అంతస్తు నందు తల్లిపాల వారోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.రామ్ తెలియజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ లో ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం పరిపాటిగా వస్తుందని పేర్కొన్నారు తల్లులు వీలైనంత తొందరగా పుట్టిన పిల్లలకు తమ పాలను పట్టించడం ద్వారా అటు పిల్లలకు ఇటు తల్లులకు ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు తల్లిపాలు ద్వారానే పోషకాలు సమృద్ధిగా అందుతాయని తల్లిపాలు బిడ్డకి అమృతంలా పనిచేస్తాయని తెలిపారు. చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్. పునీత్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం తల్లులకు తల్లిపాలు ఇవ్వాలని అవగాహన మాత్రమే సరిపోదు వారు తల్లిపాలు ఇవ్వటానికి సహకారంగా మన వ్యవస్థలు, వారు పని చేసే చోట వాటికి సహకారంగా ఉండేటట్లు సెలవులు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్. ప్రవళిక సుధారాణి మాట్లాడుతూ. తల్లికి ప్రసవం తర్వాత మొట్టమొదటగా వచ్చే ముర్రిపాలలో అనేక పోషక పదార్థాలు మరియు వ్యాధి నిరోధక శక్తిని కలిగించే యాంటీ బాడీస్ విటమిన్లు ఇతర పోషకాలు ఉంటాయని శిశువులకు ముర్రిపాలు మర్చిపోకుండా తాగించాలని తెలిపారు. ఈ తల్లిపాల వారోత్సవాల లో భాగంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటేషన్లో విజేతలుగా నిలిచిన ఎం.బి.బి.ఎస్ మరియు నర్సింగ్ విద్యార్థిని విద్యార్థుల కు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ గారిచే సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల విభాగపు వైద్యులు మరియు గైనకాలజీ విభాగపు వైద్యులు నర్సింగ్ సిబ్బంది విద్యార్థిన విద్యార్థులు స్విమ్స్ సిబ్బంది పాల్గొన్నారు

## ములుగు అభివృద్ధికి అటవి శాఖ గ్రీన్ సిగ్నల్

**ములుగు, ఆగస్టు 4:** తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది.

**30 పడకల ఆస్పత్రి..**

జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు చెప్పుకొచ్చారు. తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు నిర్ణయంతో మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తనకు మద్దతు తెలిపిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాల మనసుల్లో నుంచి తుడిచిపెట్టాలేరని సీతక్క ప్రతిఘటించారు.

## ఉపాసనకు కీలక బాధ్యతలు.. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కో చైర్మన్‌గా నియామకం..




తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ 'స్పోర్ట్స్ పాలసీ 2025'ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం 'స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థకు చైర్మన్‌గా సంజీవ్ గోయెంకాను నియమించింది. మెగా కోడలు ఉపాసన కామినేనిని కో చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణకు తనను కో చైర్మన్‌గా నియమించటంపై ఉపాసన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఈ నియామకం తనకు ఎంతో గౌరవాన్నిచ్చిందని ఆమె అన్నారు. సంజీవ్ గోయెంకాతో కలిసి పనిచేసే అవకాశం రావటం మరింత గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన పేర్కొన్నారు.

వార్తాతరంగాలు మంగళవారం 05 ఆగస్టు 2025

# ఎంపీ మల్లు రవికి వ్యతిరేకంగా పెద్దకొత్తపల్లి లో కుల సంఘాల నాయకుల నిరసన

**నాగర్ కర్నూలు:** పెద్దకొత్తపల్లి లో ఎంపి మల్లు రవికి వ్యతిరేకంగా కుల సంఘాల నాయకులు నిరసన కు దిగారు. మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ పై ఎంపీ మల్లురవి చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రధాన రహదారిపై రాస్తారోకొ చేపట్టారు. .ఈ నెల 2న జరిగిన డిప్యూటీ సిఎం మల్లు.భట్టి విక్రమార్క పాల్గొన్న బహిరంగ సభలో తనపై నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు.రవి చేసిన అనుచిత వ్యాఖ్యలను మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండు నర్సింహ ఖండించారు. పీ మల్లు రవి వెంటనే తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఆయనకు మద్దతుగా కుల సంఘాలు పలు ఏకమయ్యాయి...బైకాట్ మల్లురవి - గో బ్యాక్ మల్లు రవి అని నినాదాలతో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో చేపట్టారు.. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీ పెట్టిన అభ్యర్థి అని ఖమ్మం జిల్లాకు చెందిన స్థానికేతరుడు అయిన ఎంపీ మల్లు రవిని పెద్దకొత్తపల్లి లో అత్యధిక మెజార్టీతో గెలిపించాం. అయినా మమ్ములను కించపరిచి మాట్లాడడం తగదని అంటూ కొల్లాపూర్ లో ఎంపీ మల్లు రవి ఎలా పర్యటిస్తాడో చూస్తాం, ఆయన పర్యటనలను అడ్డుకుంటాం హెచ్చరించారు

# పోరాట యోధుడు గురూజీ.....

## శిబు సోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం



**హైదరాబాద్:** జార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ... గిరిజన సమస్యల పరిష్కారంలోనూ మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రిశిబుసోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న రాష్ట్రాలఏర్పాటుకు శిబుసోరెన్ ఎప్పుడూ మద్దతు తెలిపేవారని... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన మద్దతుదారుగా నిలిచిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని సీఎం తెలిపారు. ఎనిమిది సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని సీఎం తెలిపారు. శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 30 వినతులు..

## డిప్యూటీ కమిషనర్ అమరయ్య



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 17 మంది తమ సమస్యలు తెలుపగా, 13 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. పూలవాని గుంట, గొల్లవాని గుంట వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, చెన్నారెడ్డి కాలనీ లో నీటి వ్యాపారం చేయడం వలన తమకు నీరు లేదు పరిష్కరించాలని, డ్రైనేజీ కాలువలు మరమ్మత్తు చేయించాలని, దొడ్డాపురం వీధిలో పొంగి పొర్లుతున్న కాలువల సమస్య పరిష్కరించాలని, నాలుగు సంవత్సరాల క్రితం పైప్ లైన్ తీసుకున్న ఇంకా నీటి సరఫరా లేదని, కొటకొమ్మల వీధి లో అనధికార హోటల్ నడుపుతున్నారు అడ్డుకోవాలని, రుయా నుండి ఇస్కాన్ రోడ్డులో ప్లాట్ ఫామ్ మీద ఎక్కువ ఆక్రమణలు ఉన్నాయి తొలగించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# అధికారిక పర్యటనలో మొదటి సారి రాష్ట్ర అధ్యక్షుని రాక

## - కార్యకర్తలు బలంగా ఉన్నా నిర్దేశం చేయలేని నాయకత్వం

## - బిజెపిలో గ్రూపుల విభేదాలు వీడేనా

**పెద్దపల్లి:** పెద్దపల్లిజిల్లాలో బిజెపికి కార్యకర్తలు, అభిమానులు మెండుగానే ఉన్నా వారికి సరైన దిశా నిర్దేశం చేసే నాయకులు లేకపోవడమే పెద్ద అవరోదంగా మారిందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ రెండు గ్రూపులుగా మారిననాయకత్వంతో ఆ పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడి పోయారు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపి పగ్గాలు చేపట్టిన రామచంద్ర రావు ద్వారా ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పడుతుందనే భావన కార్యకర్తలు, క్రింద స్థాయి నాయకుల్లో ఆశలను చిగురింప చేస్తున్నాయి. గతంలో ఇద్దరు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినా ఎవరు కూడా ఇలా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. కాగా పెద్దపల్లి నియోజకవర్గం లో రెండు వర్గాలుగా రాజకీయాలు సాగుతున్నాయి. ఒకటి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణరెడ్డి, మరొక వర్గం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వున్న దుగ్యాల ప్రదీప్ కుమార్. అయితే గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ దుగ్యాలకు ఇవ్వగా ఆయనకు ఆ పార్టీ స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలువ లేకపోయిందనే ప్రచారం జోరుగా సాగింది. ఇక వీరిద్దరూ కూడా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉండరనే అపవాదు కూడా బిజెపిలో బలమైన వాదన చోటు చేసుకున్నది. గతంలో కూడా ఆదినాయకత్వం ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించలేదు పైగా గ్రూపు రాజకీయం. దీంతో చాలా మంది పార్టీలోని ఓ వర్గం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు లోపాయి కారంగా మద్దత్తుగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక రాష్ట్ర నాయకత్వం కూడా పెద్దపల్లి జిల్లాతోపాటు పెద్దపల్లి నియోజకవర్గాన్ని పక్కన పెట్టేశారనే విషయాలు అందరికి తెలిసిన బహిరంగ రహస్యం. ఇప్పటికి జిల్లా అధ్యక్షులు, ఆ స్థాయి నియామకాల్లో కూడా ఆ వర్గాల బలమే బలంగా పని చేశాయి. దీంతో చాలా మంది కార్యకర్తలు, నాయకులు పక్క పార్టీల వైపు దృష్టి సారించారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర అధ్యక్షుల రాక ఈ గ్రూపులకు బలమైన సంకేతాలు ఇవ్వనున్నట్లుగా తెలుస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో కష్ట పడ్డ వారికే భవిష్యత్ లో అవకాశాలు ఉంటాయానే వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర అధ్యక్షుని రాకతోనైనా గ్రూపు రాజకీయాలకు తెరపడుతుందో లేదో వేచి చూడాలి.

# బాలింతలు నవజాత శిశువులకు పాలు ఇవ్వాలి




**నాగర్ కర్నూల్ ఆగస్టు 4 (స్కై న్యూస్)** నవజాత శిశువులకు తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయని ప్రతి బాలింత తల్లిపాలను తప్పనిసరిగా శిశువుకు అందించాలని దీని ద్వారా సర్వరోగ శక్తులు అందుతూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి న్యాయమూర్తి నసీం సుల్తానా జిల్లా జనరల్ ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉషారాణి సూచించారు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 50 మంది బాలింతలకు నవజాత శిశు కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి బాలింత కూడా శిశువుకు పాలిందించాలని దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని అన్నారు అనంతరం ఆస్పత్రి సూపరిండెంట్ ఉషారాణి మాట్లాడుతూ మాతృత్వం మహిళలకు ఒక వరమని శిశువుకు తల్లికి గల సంబంధం ఎంతో గొప్పదని శిశువు జన్మించిన గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని ఆ సమయంలో పాలు గోధుమ రంగులో ఉంటాయని వాటిని మురుపాలంటారని వాటి వల్ల రోగ నిరోధక శక్తి జ్ఞాపకశక్తి ఆరోగ్య స్థితి మెరుగుపడడమే కాకుండా తల్లిపాలు బిడ్డకు అమృతంలా పనిచేస్తాయని అన్నారు. తల్లిపాలు తాగే పిల్లలకు తెలివితేటలు మెరుగ్గా ఉంటాయని దీని ద్వారా శిశు మరణాలను నివారించడమే కాకుండా ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధించవచ్చు అన్నారు జన్మించిన అరగంటలోపు పాలు తాపడం ద్వారా నెలలోపు శిశువులలో సంభవించే మరణాలను పూర్తిస్థాయిలో తగ్గించవచ్చని అన్నారు స్త్రీ వైద్య నిపుణుల ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ మాట్లాడుతూ బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లికి కూడా ప్రయోజనమేనని బిడ్డకు పాలు ఇచ్చే తల్లులకు అండాశయ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ వంటి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని వివరించారు. రక్తహీనత ఎముకల బలహీనత వంటి జబ్బులు రావని ప్రసాదం అనంతరం అయ్యే రక్తస్రావాన్ని అదుపు చేస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ అధికారి డాక్టర్ రవి శంకర్ నాయక్ 3 వైద్య నిపుణురాలు ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ డాక్టర్ కోటేశ్వర్ డాక్టర్ కవిత డాక్టర్ సౌమ్య కోర్టు సిబ్బంది కేశవరెడ్డి హెల్ప్ డెస్క్ ఇన్చార్జి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో నూతన బ్లడ్ బ్యాంక్ ప్రారంభం

## రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్





**మణుగూరు ఆగస్ట్ 4( స్కై న్యూస్):** మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతన ఏర్పాటుచేసిన రక్త నిల్వ కేంద్రం సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, రిబ్బన్ కటింగ్ చేసి, బ్లడ్ బ్యాంక్ లో ఏర్పాట్లను పరిశీలించారు . రక్త నిల్వ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఇతరరికి జీవం పోసే వరంగా మారుతుంది. గర్భిణీలు, తలసీమియా, సికిల్ సెల్, అనీమియా వంటి వ్యాధులతో బాధపడేవారు, ప్రమాదాల వల్ల గాయపడిన వారు రక్తానికి ముఖ్యంగా ఆధారపడుతారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలిఅని పిలుపునిచ్చారు.రక్తదానం చేయడం ద్వారా రక్తహీనతతో బాధపడే గర్భిణీలు, తల సేమియా, సికిల్ సెల్, అనీమియా, వంటి రోగులకు మరియు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం ప్రాణ రక్షణగా మారుతుంది అన్నారు. మణుగూరులో ఈ రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు కావడం ద్వారా, అత్యవసర పరిస్థితులలో పేషెంట్లకు రక్తాన్ని సమీపంలోనే అందుబాటులోకి తేవచ్చు. ఇప్పటి వరకు రక్త అవసరాల కోసం ఖమ్మం, భద్రాచలం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అది అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సందర్భంగా 20 మంది రక్తదానం చేశారు. నూతనంగా ప్రారంభించిన రక్తనిల్వ కేంద్రానికి సరిపడా రక్త నిల్వల కోసం ఈ రక్తాన్ని ఉపయోగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుశిక్షితులైన స్వేరో సైన్యాన్ని తయారు చేస్తాం

## స్వేరో కుటుంబాలకు రక్షణ గా స్వేరో కోర్

## స్వేరో కోర్ రాష్ట్ర చీఫ్ బాబు నాయక్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 4 (స్కై న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా సుశిక్షితులైన వారియర్స్, స్వేరో కోర్ సైనికులను తయారు చేస్తామని రాష్ట స్వేరో కోర్ చీఫ్ బాబు నాయక్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్ జీవన్ రామ్ భవనంలో స్వేరో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట స్వేరో కోర్ చీఫ్ బాబు నాయక్,సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ హాజరయ్యారు.అనంతరం జిల్లా అధ్యక్షులు బండమీది కృష్ణ,ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బాబు నాయక్,దుబ్బ నాగేష్ మాట్లాడతూ గ్రామ గ్రామాన స్వేరోకోర్ని విస్తరింప చేస్తారని వారి పేర్కొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్,డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయ సాధనకు క్రమశిక్షణకు,అకింతభవం,బహుజన జాతి అభ్యున్నతి భావజాల వ్యాప్తి చేసే గొప్ప సైన్యాన్ని తయారు చేస్తాం మని బాబు నాయక్ పేర్కొన్నారు.15 నుండి 25 సంవత్సరాల వయసు గల వారు స్వేరో కోర్ గా ఎంపిక చేసి తనకు సెప్టెంబర్ 22 నాటికి అందివలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ జాయిన్ సెక్రెటరీ మిద్దె ధర్మరాజు,మబ్బు రాము,సంపత్ కుమార్, కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు వట్టే కిషోర్,నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మంతటి రాము, బూషి పాగుల రామకృష్ణ,బారిగారి పరమేశ్వర్, బల్మూర్ మల్లేష్, దార్ల కాశీం,ఆలేరు మల్లేష్, రామకృష్ణ పాల్గొన్నారు

# “చదువు చెరగని ఆయుధం విద్య ఉంటే మత్తు నుంచి విముక్తి”

## డ్రగ్స్ అవగాహన సదస్సులో డాక్టర్ సామ రవీందర్ రెడ్డి సందేశం

**షాద్‌నగర్4(స్కైన్యూస్)** ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “డ్రగ్స్ ఫ్రీ షాద్‌నగర్” అవగాహన కార్యక్రమం ప్రభావవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి (అసిస్టెంట్ ప్రొఫెసర్), చదువులో కృషి పెడితే మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండగలమన్నారు. “పేదరికం అడ్డంకి కాదు %-% అలవాట్లు మారితే, యువత ఆఫీసర్ స్థాయికి ఎదగగలదు” అని సూచించారు.అలాగే డ్రగ్స్ ఎలా వస్తాయో, వాటి వినియోగం ఎలా జరుగుతోందో వివరిస్తూ, వైద్యపరంగా ఉపయోగించే ఔషధాలను అవసరానికి మించినగా వాడడం %-% అదే ‘డ్రగ్ అబ్యూస్’ అని వివరించారు. మత్తు పదార్థాల వాడకంతో విద్యార్థి జీవితం మాత్రమే కాదు, కుటుంబాలు, సమాజం కూడా నష్టపోతాయని చెప్పారు.“చదువు, లక్ష్య సాధన దిశగా ప్రయాణిస్తే, మత్తుకు అవకాశం ఉండదు” అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ స్పెషల్ టీం ఎస్పీ సీతారాం, షాద్‌నగర్ ఏసీపీ చంద్రశేఖర్, సీఐ విజయ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. స్థానిక కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# ప్రతిభ పోటీలలో విద్యార్థులు పాల్గొనాలి




**జోగులాంబ గద్వాల, ఆగస్తు4 (స్కై న్యూస్):** విద్యార్థులు ప్రతిభ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కలుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశభక్తిని చాటుదాం అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ పోటీల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం తమ ఛాంబర్ లో ఆవిష్కరించి మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఆసక్తికరమైన ప్రతిభ పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,విద్యార్థులు ప్రతిభా పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈనెల 6, 7 తేదీలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం,పాటలు, వ్యాసరచన,ఉపన్యాసం,5,8 తేదీలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపన్యాస,పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్య మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆశన్న,జిల్లా నాయకులు తిమ్మప్ప,నరసింహ, అభిరామ్,ప్రవీణ్,ఎలీషా,రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 69ఫిర్యాదులు

## అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను.



**నారాయణపేట ఆగస్టు 4 (స్కైన్యూస్)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ఎ. ఓ. జయసుధ తదితరులు పాల్గొన్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137